ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 7-7-1963

విడిపోయిన బంధాలు

— కృప —

ప్రియమైన రమా!

ఈ ఉత్తరం చదివి నీవు ఏమైపోతావో ఊహిస్తుంటే నాకు భయం వేస్తున్నది. ఇలాంటి ఉత్తరం వ్రాయడానికి నా మనస్సు వాకలాన్ని ముందుకు సాగనివ్వడంలేదు. కాని పరిస్థితుల ప్రాబల్యం చేతనం మీద ఎంతగా ఉంటే నేనిలా వ్రాస్తున్నానో నీ వే ఊహించుకో! నీతో ఒక్కమనవి. ఏవిధమైన ఆవేశమూ లేకుండా ఈ ఉత్తరం చదువు. నేను నిన్ను మోసగించానని నిన్ను ద్రోహం చేశానని మాత్రం ఎన్నడూ తలచవద్దు. నన్ను క్షమించు రమా! నేను కోరుతున్నది ఇదే.

మొట్ట మొదట నిన్ను కాలేజీలో చూసినప్పుడే నా హృదయంలో ఏవేవో భావాలు చెలరేగాయి. ఎలాగైనా నీతో పరిచయం చేసుకోవాలనే సంకల్పం వాళ్లో జనించింది, కాని అనుకోకుండానే ఆరోజు డిబేటింగ్ లో మనిద్దరం పరిచితుల మయ్యాం. ఆరోజు మొదలు ప్రతిరోజు మనం మాట్లాడుకోవడం, సంయోగ్రం కాలేజీ విడవగానే ఏ చీనిదగ్గరో కలుసుకోవడం ఎన్నో విషయాలు, ఎంతో సేపూ మాట్లాడుకునే వాళ్ళం. నీవు మాట్లాడే ప్రతి అక్షరం లోనూ తనిచూడని అమృతం చిలికేది. నీ ప్రతిమాట నా జీవిత సౌధానికి పునాదిక్కి పోవాలంగా భావించుకునే వాడిని. ఇలా మనిద్దరిమధ్య ఏదో అవ్యక్తమైన మధురానురాగం వర్ధిల్లింది. అదే చివరకు ప్రేమలతగా మారి మన యిద్దర్నీ గాఢంగా బంధించి వేసింది. కాని ఈ రోజు నేనీ బంధం నుండి తొలగి పోతున్నాను.

రమా! నాకు ఈ ప్రపంచంలో అన్నీ అంటూ ఉన్నదంటే అది అమ్మ దగ్గరతో ఉంది అమ్మా! — నన్ను చిన్నప్పటినుండి అన్ని లోట్లను భర్తీ చేస్తూ, ఎన్నో కష్టాలకు గురై నన్ను పెంచి అంటనివ్వకుండా, అల్లారుముద్దుగా పెంచి పెద్దచేసిన అమ్మా! అమ్మది ఎంత తీయని మనస్సో చెప్పలేను — ఆమె మాటా! అనిపిలిస్తే నా హృదయం పొంగలేని సంతోషంతో నిండిపోతుంది. అసలు ఆ అమ్మే నాలో ఉంది, నే నే అమ్మలో ఉన్నాను — అలాంటప్పుడు అమ్మ మనస్సుకు ఏ మాత్రం గాయం తగిలినా అది నా మనస్సుకు తగిలినట్లు గానే భావిస్తాను, అమ్మ కళ్ళల్లో నీళ్ళు చూడడం నేను సహించలేను.

నిన్నటి రోజున నీతో కలిసింతర్వాత యింటికి వచ్చాను. యింట్లో అడుగు పెట్టాను. గదికి మూలన అమ్మ కూర్చుని ఏడుస్తూ వున్నది. నా మనసు బాధతో నిండిపోయింది. అమ్మ దగ్గరికి వెళ్ళి అమ్మా! అమ్మా! ఏందుకేడుస్తున్నావే నాతో చెప్పవే! అనలు ఏం జరిగింది? నిన్నవరైనా ఏమైనా అన్నారా? అని ప్రశ్నించాను. అమ్మ నన్ను పట్టుకొని మరింతగా ఎడ్వసాగింది. నాకేమీ అం కాలేదు. "చెప్పమ్మా ఎవరేనా అన్నారో ఇప్పుడే అడుగుతాను!" అన్నాను.

కాస్సేపటికి అమ్మ కళ్ళు తుడుచుకుంది. జరిగిందంతా వివరంగా చెప్పింది. నన్న మీ నాన్నగారు మా యింటికి వచ్చారట—అమ్మ సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టి వెళ్ళిపోండి ఇక్కడి నుండి!" అంటూ తలుపులు వేసుకుంటిట్ట అమ్మ.

చూడు రమా! నిన్ను ప్రేమించినందుకు ఎంత పెద్ద కళంకం వచ్చింది. అమ్మేకాదు. నేనుకూడా సహించలేకపోయింది అందుగురించే నేను వెళ్ళిపోతున్నాను అమ్మను తిసికొని.

ఒకప్పుడు అమ్మే అనేది. "రమ పెద్దింటి అమ్మాయి డబ్బు కూడబెట్టి చుట్టూ వున్న పారిత మానవ ప్రపంచాన్ని గూర్చి తలచకుండానే, స్వార్థంతో, ఆనందంగా విలాసంగా జీవితాల్ని గడపటం మాత్రమే నేర్చుకున్న తాలూకు స్త్రీ ఆ మె! లోపాంకన్నా కఠినమైన లోపాంతో తయారయిన వారి హృదయాల్లో మానవత్వం ఉండదు కనుక వాటికి దూరంగా వుండి తిరాలనేది ఆ మాటల్లోని సత్యం ప్రయోగపూర్వకంగా గమనించగలిగా నీ రోజు — ఒక వ్యక్తి పడే బాధల్ని చూసి అలాటి బాధలేమే

కథానిక

తమకు లేవని ఆనందాన్ని పొందటమే మీలాటి వారి అభిలాష — దానికి నేను సంతోషిస్తున్నాను.

కాని నాకు కావలసింది అమ్మ! మిగతా ప్రపంచమంతా ఎలా పోయినా నా కా విచారమే లేదు నా దృష్టిలో ఆమెకు ఎవ్వరూ సరిరారు ఆమె కోరిన దాన్ని నిరాకరించడం, ఆమె చూపిన బాటను తప్పుకోవటం నేను బ్రతికి ఉండగా జరగనివ్వను. ఇదే నా దీక్ష — ఇదే నా కనిన కర్తవ్యం — నేనేదో అమ్మ కోసం త్యాగం చేస్తున్నానని, నా సర్వస్వాన్ని అర్పిస్తున్నానని, ఎన్నడూ అనుకోలేను. ఆమె నాకు చేసిన త్యాగంతో పోలుస్తే, నేను జీవితమంతా చేయగలిగింది ఒక భాగమే అవగలదు.

నిన్నటి రోజున అమ్మకు జరిగిన అవమానం నా జీవితంలో మానని గాయం, హృదయంలో ఆరని మంట, దానిని చల్లార్చుకునేందుకే వెళ్ళిపోతున్నాను. ఈ ఉత్తరం నా జీవితంలో కడపటిదే కావచ్చు — నీవు నాకోసం ఏమీ త్యాగం చేయవద్దు అసలు నాకోసం వెతకవద్దు కూడా— నేను ఎక్కడికి వెళ్ళుతున్నానో నాకే తెలియదు. ఈ సువిశాల విశ్వంలో మా యిద్దరికీ స్థానం లేకపోలేదు. మీ లాటి కుటిలత్వాల్ని అవరోధ పరిచేందుకు మాత్రం నాకు ఏ విధమైన హక్కులేదు. జీవిత పథంలో ఎదురయ్యాం — ఇద్దరం కొంత దూరం ప్రయాణం చేశాం—కాని నీగమ్యస్థానం వేరు. అందుకనే నేను విడిచిపోవటం అత్యవసరమైంది. ఇందుకు నీవు విచారపడక్కర్లేదు — నా కన్నా ఎక్కువైన వాళ్ళుండగా నీవు నాకోసం తపించడం అనవసర మౌతుంది. నేను నీకు చేసిన సహాయం లేదు. కాని పైగా మీ నాన్నగారి మనస్సుకు బాధకలిగించినందుకు విచారిస్తున్నాను. నీ వు నా చదువుగురించి చేసిన సహాయం మాత్రం ఆ జన్మాంతమూ మరచిపోలేను. నన్ను మరచిపోయేందుకు మాత్రం ప్రయత్నించు అది నీ అభివృద్ధికి తోడ్పడుతుంది. నీ అభివృద్ధే నా ఆత్మకు తృప్తి. ఇదే నా చివరి నమస్కృతులు.

ఇట్లు
వారిబాబు

ఉత్తరం చదివిన రమ కళ్ళ నుండి అశ్రుబిందువులు జలజల రాలాయి. అయిదు సంవత్సరాల క్రితంది ఆ ఉత్తరం ఈ రోజు తీరువాలోని పాత్రపుస్తకాలు పద్దుతూంటే దొరికింది. రమ హృదయంలో మానిన గాయంలేపినట్లయింది మరిచిపోయిన గతాన్నంతటినీ, మళ్ళీ ముందర తెచ్చి పెట్టింది. ఆ ఉత్తరం మంచంమీద పడి వెక్కి వెక్కి ఏడ్వసాగింది "హరిబాబు" తన హృదయాలయంలోని దేవుడుమనసారాఆరాధించుకున్నఆరాధ్యదైవం. ఆ సుందర విగ్రహం తన హృదయాలయంలో శాశ్వతంగా నిలిచి పోతుందనుకుంది. కాని సమాజం దాన్ని ఉండనివ్వలేదు. తనకు సమాజాన్ని ఎదుర్కొనే శక్తి లేకపోయింది. చివరకు దానిని లొంగిపోయింది.

"రమా! ఓ రమాదేవిగారు! "అన్న భర్త రఘు పిలుపు వినపడగానే రమ ఉలిక్కిపడి వమిటతో కళ్ళు తుడుచుకుంటూ భర్త కెదురుగా వెళ్ళి అయన చేతిలోని మెడిసిన్ బాగ్ తీసికొని బల్ల మీద పెట్టింది. "ఈవేళ పొందరాశే వచ్చావేనే?" అని ప్రశ్నించింది రమ మామూలుగా.

"ఆ ప్రశ్నకు సమాధానం నీవే చెప్పుకోవాలి రమా!" అన్నాడు రఘు నవ్వుతూ.

"నే నా!" కాస్సేపాలోచించి "ఓహో ఈ వేళ సినిమా ప్రోగ్రాం కదూ!"అ ది రమ.

"ఆ ఆ.... అందుకే పొందరాశే వచ్చింది రమా తొందరగా తయారవ్వు ఈ లోగా నేను ముఖం కాళ్ళు చేతులు కడుక్కొనివస్తా నంటూ జాకీదూం లోకి వెళ్ళాడురఘు రమకు విలువైనదుస్తులు ధరించుకోటానికి మనసంగీకరించలేదు.

అంటార్కిటికా హిమావృత ఖండంలో వివిధ పరికరాలతో అమెరికన్ శాస్త్రవేత్తలు నైసర్గిక స్వరూపాన్ని సర్వేచేస్తున్న దృశ్యం.

స్కెచ్

పోస్టాఫీసులో...

పోస్టాఫీసు జనానికి తంతి తపాలా సౌకర్యాలే కాక, యింకా కొన్ని అనవసరపు సౌకర్యాలు కూడా, అమితమైన ఆప్యాయతతో అడగకుండా పాలంటరీగా, కలుగజేస్తుంది....

వానాకాలం అనుకోకుండా ఆకాశం మేఘావృతమై, వడన్గా వర్షిస్తే, దారేపోయే బానయ్యలకు, తడవకుండా యింటికి చేరదలచుకొన్న వారికి, ఛత్రవిహీనులకు, అందుబాటులో ఉండే ఆసరా....పోస్టాఫీసు వరాండా....

గాలికి తిరిగే గార్డభరాజాలకు, కులాసాగా తిరిగే కువళాదులకు, మజాగా మేసి, నెమ్మదిగా, సజావుగా నెమరువేసే మహిషాలకు కూడా.... విశ్రాంతి స్థానం....ఎవరూలేని విరామ స్థావరం కూడా....అదే వరండా....

పూసలు, ఊలు దారాలు కుంకుమ భరిణెలు. పిన్నీసులు వగైరా సన్నని సరకులు. సరసమైన ధరలకు అమ్ముకొంటూ రోజుకొక ఊరు తిరిగే దిక్కులేని దేశద్రిమ్మరులకు. విచ్చుగాళ్ళకు, పుట్ పాత్ పుణ్యాత్ములకూ, పోస్టాఫీసు వరాండా, అడ్డెలేకుండా వచ్చే అమోఘమైన ఆసరా....

అలాంటి నమస్త జన, జంతుజాల సహాయకారి అయిన తపాలా ఆఫీసు వద్ద....ఒకానొక రోజు .... ఉల్లాసమైన ఉదయాన...

పైన చితచిత వాన....

పోస్టాఫీసు వరండా పైనున్న ఎస్బెస్టాస్ రేకులు చినుకులకు చిటపట మంటున్నాయ్....

పొంధుల పాదవిద్యాలకంటుకొన్న మకిలాం పట్టెడు దిగుమతి అయింది తప్పనిసరిగా వరండా లోనికి .... వరండా అంతా చిందరవందర....చిదర పుడ్తోంది ....చిత్తడి చిత్తడిగా ఉన్నది....

కిటికీలు తెరవలేదింకా .... లోపల గుమాస్తాల గుసగుసలు....ఎవేవో వాళ్ళ పోస్టల్ పరిభాషలో. కేకల్లాంటి కుంతలు....వందడి....

"కాసింసాబ్! .... మనీ ఆర్డర్ మువార్ నహీబదలేహా!"

"ఘూల్ గయాసర్ కార్! .... అభీబదల్ కే దేవుంగా సాబ్!....అభీఆయా!.... అరే అస్వర్ చాహా .... యి ధర్ అవ్ నా!"....

"టక్ ....టక్ ....టక్ టక్ ....టక్ టక్ జనం ప్రాసిన కార్డులు, కవర్లు .... వగైరా వంటి మొహాల మీద, స్టాంప్ పాడ్ మీద అద్దుతూ, యినవ ముద్దర్లతో యిష్టమొచ్చినట్లు మోదుడు....

"ఖాదస్తగీర్!....టపా ఆయాసర్ కాహై....సబ్ థైలే అగయేహా!?....

"జీ హాన్ ....సబ్ అగయే .... సబ్ మిలాకే, పాంచ్ బ్యాగ్ సర్జ్ కార్....

[మిగతా 4 వ పేజీలో]

కమలాకాంత్ శర్మ

కుమాన్ వాసులైన భోటియాల ఆచార వ్యవహారాలు

భోటియాలుకుమాన్, నేపాలు, సిక్కిమ్ భూటాన్, తూర్పు టిబెట్టుప్రాంతాలలో నివసిస్తారు. ఇప్పుడు వారు హెచ్చుగా నివసిస్తున్న ప్రాంతానికి టిబెట్టుకు వాణిజ్యంరీత్యా ఏదో విధమైన సంబంధం ఉంటూనే ఉన్నది. వీరు టిబెట్టు పల్లె ప్రాంతాలలో ఒక చోట నుంచి మరో చోటుకు తరచు వలస పోతూ ఉండేజనాభా కాయ ధాన్యం, చక్కెర, చిల్లర వస్తువులు, టిబెట్టుకు దక్షిణంగాఉన్న లోయ ప్రాంతాల వ్యవసాయదారులకు ఉప్పు; ఉన్ని మొదలైనవి తరఫరా చేస్తూ ఉంటారు.

ఈ భోటియా వర్తకులకు చెందిన ఒక వర్గం ప్రజలు ఉత్తర ప్రదేశ్ లోకుమాన్ ఉత్తర సరిహద్దులలో నివసిస్తున్నారు. ఒక క్రొత్త పరిపాలనా యూనిట్ క్రింద ఏర్పడిన ఈ ప్రాంతాన్ని ఉత్తర ఖండ్ అని వ్యవహరిస్తున్నారు ఇతర ప్రాంతాలలో నివసించే భోటియాలలో ఎక్కువ శాతం మంది కుమాన్ లోని భోటియాన్ లోని భోటియాలలో దాదాపు సగంమందిహిందువులువీరుతాము హిందువులమని చెప్పుకోవడమే కాదు వారికి సంబంధించిన మంత్ర తంత్రాలన్ని సంస్కృత భాషలో ఉన్నాయి.

గంగా, కాళీ నదులకు చెందిన ఆనేక ఉపనదులకు పద్మస్థానం ఇది ఇవిఇక్కడ జన్మించి మహావేగంతో క్రిందకు ప్రవహిస్తాయి. ఈఉపనదుల మూలంగాఅయిదు ప్రధానమైన నదీలోయ ప్రాంతాలు ఏర్పడినాయి, కుమాన్ కు చెందిన భోటియాలు ఈ లోయ ప్రాంతాల వెంట స్థిరనివాస మేర్పరచుకొన్నారు. ఈ ఉపనదుల వెంటఉన్న మార్గాలలో వీరు రవాణా సౌకర్యాల కల్పించుకొన్నారు. వీరు టిబెట్టుకు వెళ్లే కనుమలు కూడా ఈ నదుల ఉన్నస్థానాల పైమీంలో నే ఉన్నాయి.

భోటియాలు నివసించే ఈఅయిదు ప్రధానమైన నదీలోయ ప్రాంతాలు మనకు అనాది నుంచి బాగా తెలిసినవే. ఇందుకు ప్రధాన కారణం కైలాస పర్వతానికి, మానవసరోవరానికి ఈ లోయలోనుంచే వెళ్లాలి. వీటిలో ఒక లోయలో ఉన్నది సుప్రసిద్ధ బదరీనాథ దేవాలయం.

ఈ అయిదు లోయలలోఅక్కడక్కడ మంచుకప్పిన ఉత్తుంగ పర్వత శ్రేణులు అడ్డంగా ఉండడం చేత ఒక లోయనుంచి సరాసరి మరో లోయకు వెళ్లడం చాలా కష్టం. ఈ అయిదు లోయలు ఇలావేరుపడి ఉండటం చేతనే ప్రతిలోయలో ఒక సాంస్కృతిక వైలక్షణ్యం కన్పిస్తుంది. అయితేఎక్కడికక్కడ ప్రజలలోసమైక్యతాభావం, ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. వారికి వేరే భాష, జీవన విధానం ఉన్నాయి. ఈ విశేషాల విషయం వివిధ లోయలలోని భోటియాలకు కూడా తెలుసు.

ఈ అయిదు లోయలో నివసించే భోటియాలను రెండు వర్గాల క్రింద విభజించ వచ్చును మానా, నితీ, జాహార్ — ఈ మూడు పశ్చిమ దిక్కు లోయల క్రిందకూ, దార్చులా, జ్యాన్తీ, చాన్ దాన్లీలు తూర్పు దిక్కు లోయల క్రిందకూ వస్తాయి పశ్చిమ లోయల భోటియాలంతాఒక వర్గం క్రిందకు వస్తారు. వీరు హిందువులు. తమ దైనందిన జీవితంలో హైందవ మత ధర్మాలను పాటిస్తారు, ఈ మూడు లోయల భోటియాలలో ఒకరితో ఒకరికి వివాహ సంబంధాలు హెచ్చుగానే ఉన్నాయి. తూర్పు లోయలలో నివసించే భోటియాలు రెండవ వర్గం క్రిందకు వస్తారు. వీటిలో కూడా ఒకరిలో ఒకరికి వివాహ సంబంధాలు ఉన్నాయి. కాని మొదటి వర్గం వారిలో కన్పించని కొన్ని ఆచారాలు వీరిలో కన్పిస్తాయి. పశ్చిమ లోయల భోటియాలు అనేక టిబెట్ దేశీయ

డాక్టర్ ఆర్.పి.శ్రీవాత్సవ
(సాగర్ విశ్వవిద్యాలయ మనుష్య శాస్త్ర విభాగం డైరెక్టర్)

పదాలు మిశ్రమంచేసి పహారీ హిందీకి చెందిన మాండలిక భాషమాట్లాడతారు. తూర్పు లోయల భోటియాల భాష టిబెట్ బర్మా భాషా కుటుంబానికి చెందిన భాష, అయితే ఇందులో కూడా చాలా హిందీ పదాలు వాడకంలో ఉన్నాయి.

కుమాన్ లోని భోటియాలు టిబెట్టు ప్రజలతో కలిసి పోవడంచేత వారిలో అక్కడక్కడ మంగోలియా జాతి లక్షణాలు కన్పిస్తాయి వీరి పూర్వులు గార్వాల్, నేపాల్ నుంచి వచ్చిన హైందవ రాజపుత్రులు టిబెట్టులో వాణిజ్యరీత్యా కొన్ని హక్కులు సంపాదించినతర్వాత వారిక్కడస్థిర పడ్డారు. కుమాన్ ప్రాంతపు హిందూ రాజులు ఈ లోయల పరిపాలన విషయంలోఎంతో శ్రద్ధా నక్తులు కనబరచినట్లు చరిత్రను బట్టి స్పష్టమవుతున్నది.

ఈ భోటియాలు నివసించే గ్రామాలు మన దేశ సరిహద్దులలో సముద్ర మట్టానికి 10 వేల నుంచి 14 వేల అడుగుల ఎత్తున ఉన్న హిమవన్ పర్వత ప్రాంతాలలో ఉన్నాయి. ఈ కొండలు సంవత్సరంలో ఆరు నెలలు మంచుతో పూర్తిగా కప్పేసికొనిపోయి ఉంటాయి. ఇక్కడ జీవనోపాధి సంపాదించుకోవడం ఎంత కష్టమో సులభంగా ఊహించుకోవచ్చును.

దీనికి దక్షిణంగా సారవంతమైన భూములు ఉన్నాయి. ఈ లోయలు భాగ్యవైభవాలతో విలసిల్లినాయి. ఇక్కడి వాతావరణం సౌఖ్యదాయకంగా. వెచ్చగా ఉంటుంది. మొన్న మొన్నటి దాకా ఇక్కడి వ్యవసాయదారులవద్ద నియ్యం. బార్లీ, మొక్కజొన్నలు కోకొల్లలుగా నిలవఉండేది. అయితే వారికి ఉప్పు, ఉన్నివంటి అత్యవసర సరుకులు అందేవి కావు టిబెట్టులో గ్రామ ప్రాంతాలలో ఒక చోట నుంచి మరోచోటకు వలసపోయే కొంతమంది ప్రజలు టిబెట్టు మైదానాలలో లభించే ఉప్పు, బాళాయ్య లవణం, బంగారపు రజను వీరికి తెచ్చి అందచేస్తూ ఉండేవారు వీరికి బదులుగా తమ దేశంలో పండించుకోబేని కాయధాన్యం తీసుకొని వెళ్ళేవారు. ఇలా ఈ రెండు ప్రాంతాల మధ్య వాణిజ్యం క్రమంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది.

భోటియాలు మంచి వ్యాపారం చేయగల సమర్థులే, మంచి లాభాలు సంపాదించిన వారే. అయితే. రవాణా సౌకర్యాలు సరిగా లేక పోవడంచేత మార్గమధ్యంలో బరువులు మోసే జంతువులు వాత పడడం చేత వారి వ్యాపారం దెబ్బతిన్నది.

ఇక్కడి వాతావరణ పరిస్థితి మూలంగా వీరుసంవత్సరం పొడుగూతా ఒక్క చోట ఉండే అవకాశం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని ఎదుర్కొటానికి వారు రెండు చోట్ల ఇండ్లు కట్టుకున్నారు. వేసం కాలంలో సరిహద్దు సమీప ప్రాంతంలో కట్టుకొన్న ఇండ్లలోకి మారతారు జూలై సెప్టెంబర్ల మధ్య అనేక సార్లు టిబెట్టు దేశపు మార్కెట్లకు పోయివస్తూ ఉంటారు: అక్టోబరు నెలాఖరుకు ఇక్కడకు 80 నుంచి 50 మైళ్ళ దిగువ వెచ్చగా ఉండే లోయ ప్రాంతాల స్వగృహాలకు తరలి వెళతారు. వీరి సామాన్లు మోయడానికి గొఱ్ఱెలు, మేకలు ఎక్కువగా ఉపయోగపడతాయి నవంబరు నుండి ఏప్రిల్ వరకు కుమాన్ లో వివిధ ప్రాంతాలకు, పశ్చిమ నేపాల్ ప్రాంతాలకు వెళ్ళి వ్యాపారం చేస్తారు. ఏప్రిల్ మాసం ఆఖరుకు మళ్ళీ వేసంగి విశ్రాంతి గృహాలకు వెళతారు.

కొన్ని నెలలు ఇక్కడా మరికొన్ని నెలలు అక్కడా గడుపుతూ రావడం చేతనే ఈ భోటియాలకు వ్యవసాయం అంత ప్రధాన విషయం కాలేదు అయితే జాల్ దాన్సీ భోటియాలను ఇందుకు అపవాదుగా చెప్పుకోవాలి. వీరు నివసించే ప్రాంతంలో ఏడాదికి రెండు పంటలు పండుతాయి. వీరు వ్యవసాయం ప్రధాన వృత్తిగా స్వీకరించి ఇక్కడ స్థిరపడి పోయ్యారు.

కుమాన్ లో అన్ని ప్రాంతాల భోటియాలు రకరకాల ఉన్ని దుస్తులు, ఉన్ని టోపీలు మొదలైనవి తయారు చేసుకొని అమ్ముకొని అదనపు ఆదాయం సమకూర్చుకొంటారు. ఈ అల్లికి పని అంతా భోటియా స్త్రీలే చేస్తారు. భోటియాలు చేసే అందమైన దుప్పట్లు, కంబళ్ళు, తివాచీలకు కుమాన్ లో మంచి ధర పలుకుతున్నది,

భోటియాల సాంఘిక వ్యవస్థ

— ఒక్కొక్క లోయ ఒక్కొక్క ప్రధాన యూనిట్టు క్రింద భావించడానికి వీలులేదు. వారి సాంఘిక వ్యవస్థలో గ్రామం, వర్గం కుటుంబం ఈ మూడూ ముఖ్యమైన విభాగాలే ప్రతిగ్రామానికి ఆగ్రామ వ్యవహారాలు చూడడానికి ఒక గ్రామ పెద్ద ఉంటాడు. ఒక పంచాయితీ ఉంటుంది. భోటియాలకు పిల్లలకు తమ సహజవనరులను ఉత్తమంగా వినియోగించుకోడంలోవారి గృహాలలోనే మంచి శిక్షణ ఇస్తారు.

హిందూ మతావలంబకులైన పశ్చిమ లోయల భోటియాలు పిల్లలు పుట్టినప్పుడు పెళ్ళిళ్ళు జరిగినపుడు ఎవడైనా చనిపోయినప్పుడు కర్మకాండ నిర్వహించడానికి బ్రాహ్మణ పురోహితుడ్ని పిలుస్తారు, వివాహాలు పెద్దల ఆమోదంతో జరుగుతాయి. వితంతు వివాహాలంటే వీరికి గిట్టవు: జాహార్ లోని భోటియా మహిళలకు ఘోషా ఉన్నది. ఈ ఆచారం ఇక్కడి ఇతర ప్రాంతాలలో లేదు. పశ్చిమ లోయల భోటియాలలో హిందూ ఘూసియా రాజపుత్రుల సంప్రదాయాలు, మతాచారాలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి.

బ్రిటిష్ వారు ఈ లోయలను గూర్ఖా లవద్ద నుంచి తీసుకోక పూర్వం ఈ ప్రాంతాలకు దాదాపు సంపూర్ణ స్వాతంత్ర్యం స్వయం పరిపాలన ఉండేది. బ్రిటిష్ పరిపాలనా కాలంలో టిబెట్టులో వారి వ్యాపారం అభివృద్ధి చెందింది.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భోటియాలు ఒక క్రొత్త సమస్య ఎదుర్కోవలసి వచ్చింది. చైనావారు టిబెట్టులోప్రవేశించడం. పూర్వంవలెనే దోగ్యాలతో చేసుకొన్న వాణిజ్య ఒప్పందాలకు విరుద్ధంగా వ్యాపార విషయంలో కలుగ చేసుకోడం జరిగింది. ఇందుకు సంబంధించిన చైనా, ఇండియా దేశాల వాణిజ్యఒప్పందాన్ని కూడాచైనావారు మన్నించలేదు. గత సంవత్సరం వరకు భోటియాల వ్యాపారం క్రమంగా దిగజారిపోతూ వచ్చింది చివరకు పూర్తిగా నిలిచిపోయింది. వారి ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మ అయిన వ్యాపారంలోఅలా నాశనం అయిపోయింది. అయితే గత ఎనిమిది సంవత్సరాలుగా ఈలోయలలో జాతీయ విస్తరణ సేవా సహకార బ్లాకులు పని చేస్తూ వచ్చాయి. ఈ బ్లాకులలో భోటియాలకు గొర్రెల పెంపకం కుటీర పరిశ్రమలు, వ్యవసాయం వంటి విషయంలో శిక్షణ ఇచ్చి వారికి పునరావాస సౌకర్యం కల్పించబడుతుంది. వారికి ప్రత్యామ్నాయ వృత్తి పనులు కల్పించారు.

ఇక్కడ ఉన్న ఉన్నత పాఠశాలలోను కళాశాలలోనూ భోటియాలాబాలికల సంఖ్య నానాటికి పెరుగుతోంది. విద్యావ్యాప్తి పూర్వంకంటే ఎక్కువగా జరుగుతున్నది. ఇప్పుడు భోటియాలు అత్యధిక సంఖ్యలో మాతృదేశ జాతీయ జీవన రంగంలోమిగతా భారతీయులతోపాటు కృషి చెయ్యడానికి ముందుకు వస్తున్నారు.

అంతరిక్ష యాత్రలు

సోవియట్, అమెరికన్ విజయాల సమీక్ష

వాలెంతినా తెరెష్కోవా, ఓస్టోక్—ఐదు ఓస్టోక్—ఆరులతో తమ రోదసీయాత్రలను పరిపూర్తిచేసుకుని దివిసుండి భువికి స్వస్థంగా తిరిగివచ్చారు. వ్యోమనౌకలు రెండూ, వాటిలోని ఉపకరణములూ చక్కగా పనిచేసాయి. గగనవిహారులకు కావలసినగాలి, వాతావరణం అన్నీ నౌకాలోకాలలోనే అమరికయినాయి.

ఈమధ్యనే అమెరికన్ వ్యోమగామి కూపర్ కూడా రోదసీవిహారం జరిపారు. కక్ష్యలోకి ప్రవేశపెట్టబడిన తొంభై నిముషాలకే ఆయన ప్రమాదసూచకరంతిని యిచ్చారు. మెక్సికోకుచెందిన పయమాస్ నక్షత్ర పరిశోధనాలయం ఆ తంతిని అందుకొన్నది. ఆయన తమ నౌకాకోశంలో ఉద్భూతమైన ఉష్ణవాతావరణాన్ని చల్లబరచటానికి ఆయనకు త్రాగటానికి ఉద్దేశితమైన జలాలను పదింట ఒకవంతు వినియోగించవలసిన పరిస్థితి ఏర్పడ్డది. ఆయన కక్ష్యలో మూడవ పరిభ్రమణంచేసినప్పుడే వాతావరణపు ఉష్ణోగ్రత (కోశంలో) 82 సెంటీగ్రేడ్ డిగ్రీలకు దిగింది. ఉష్ణోగ్రత. వాతావరణ పరిస్థితులను కోశంలో అదుపులోవుంచే వ్యవస్థ ఆ వ్యోమనౌక ఫెయిత్—ఏడులో సరిగా పనిచెయ్యలేదని రోదసీ పరిశీలనలకు సంబంధించిన అధికారి జాన్ పావెర్స్ వ్యక్తంచేసారు.

ఆగస్టు 1962లో సోవియట్ ఖగోళ యాత్రికుని ప్రయాణం టెలివిజన్ తెర మీద చూపబడినట్లే వాలెరి బైకోవ్స్కీ యాత్రనుకుడాంక్షోపలక్షల మందిప్రజలు టెలివిజన్ తెరమీదచూచారు. గగన విహారిణి వాలెంతినా చిరునవ్వుతోఉన్నవదనాన్ని సోవియట్, ఇటలీ, ఫ్రాన్స్, బ్రిటన్, బెల్జియమ్, ఆస్ట్రియాలోనులు టెలివిజన్ తెరమీదచూచి అపరిమితంగా ఆనందకపడ్డారు. వ్యోమనౌకలు రెండూ ఒకదానికొకటి చేరువలో ప్రయాణించినప్పుడుప్రజలందరిచూపులూకక్ష్యమీదనే కేంద్రీకృతమైనాయి. 'ఫెయిత్—ఏడు' యానాన్ని టెలివిజన్ తెరమీద చూపటానికే సాధ్యపడలేదు.

సోవియట్ వ్యోమగాములు తమ రోదసీయాత్రలో భూతలంమీద వింధారగించినట్లే సుష్టుగాభోజనంచేసారు. కూపర్కు ఆహారాన్ని భుజించటానికి, జలపానంచెయ్యటానికి ఎంతో కష్టమైపోయింది. ఆహారం, జలాన్ని వ్యోమగామికి సమకూర్చిపెట్టే ఉపకరణములు 'ఫెయిత్—ఏడు'లో సరిగా పనిచెయ్యనందున కూపర్ నిర్జలీకృత పరిస్థితికి గురై ఏడుపాములబరువును కూడా కోల్పోయ్యారు. కాగా దిగటానికి రెండున్నరగంటలముందర కూపర్ వ్యోమనౌక స్వయంచాలక నియంత్రణ సరిగా పనిచెయ్యలేదు. మాన్యుయల్ నియంత్రణసాయంతో ఆయన దిగవలసి వచ్చింది.

అమెరికన్ పత్రికలు, రష్యన్లు పెద్ద పెద్ద వ్యోమనౌకలనుపంపుటలో కృతకృత్యులైనారని ప్రాసాయి, ఈవిషయాన్ని చెబుతూరోదసీ 'సాంకేతిక విషయాలలో అమెరికన్లదే ముందంజగా ఉన్నదని ఆ పత్రికలు ధ్వనించాయి. వైకోవ్స్కీ, తెరెష్కోవా యాత్రలను" కూపర్ అంతరిక్షయాత్రను పోల్చిచూస్తే ఈ మేడిపండు వాతల అంతర్యం బయటపడుతుంది. అల్ బ్రుకీ ఎయిర్ ఫోర్స్ బేస్"లో అమెరికన్ ఖగోళ యాత్రార్థులకు దిగటంవిషయంలో శిక్షణయివ్వబడుతున్నదని పత్రికలలో వచ్చింది. అంటే అమెరికన్ సాంకేతిక ప్రక్రియలు శోధన స్థాయిని అందుకొన్నవనుకోవాలా లేక ఆచరణలోనూ ధృవపడినవనుకోవాలా? కూపర్ యాత్ర తరువాత మరి పదిని మిది మాసాలవరకూ అమెరికన్ ప్రయోగాలు ఏవీ జరగవని ఇదమిద్ధంగా తెలుస్తున్నది అమెరికాకుచెందిన హ్యూస్టన్ వ్యోమనౌకా కేంద్రపు అధిపతి రాబర్ట్ గిల్రూట్, ఆకేంద్రపు ఉపాధిపతి వాల్టురే విలియమ్ ఏదోవిధంగా రష్యన్ రోదసి ప్రమాణాలను మించిపోవాలని ఎంతో ఆరాటపడుతున్నారు.

'సోలో' యాత్రలు కొన్ని కొనసాగించాలని ప్రయత్నిస్తున్నారు. ఆ అధిపతుల ఆకాంక్షలు, ఆశాంక్షలుగానేఉన్నాయి. ఒక్క వాలెంతినా తెరెష్కోవా, అమెరికన్ వ్యోమగాములు యాదవన్మందీ ఇప్పటికి రోదసీలో గడిపిన కాలంకంటే ఎక్కువకాలంయాత్రించారు. అమెరికన్ వ్యోమగాముల కంటే సోవియట్ వ్యోమగాములు ముందున్నమాట నిజమే; అంతమాత్రంతో అమెరికన్ వ్యోమగాముల కంటే సోవియట్ వ్యోమగాముల త్యాగనిరతి, ధైర్యసాహసాలు తక్కువైనవని ఎవరూ అనలేరు. సోవియట్ ప్రజలు, బాధ్యతాయుతమూ, కష్టసాధ్యమూ, అపురూపమూ అయిన ఈ అంతరిక్షయాత్రలను వినోదంకోసం ఉద్దేశితమైన గారడీలక్రింద భావించటంలేదు. విజ్ఞాన, సాంకేతిక, నియంత్రణా, వైద్య, జీవరసాయనిక శాస్త్రాల సంపుటీకరణం, సమన్వయీకరణంగా అంతరిక్షయాత్రలకుమహత్తర ప్రాముఖ్యం యివ్వటంజరుగుతున్నది

మూడురోజులు రోదసీ యాత్రను జరిపిన వాలెంతినా తెరెష్కోవా వ్యోమనౌకలోనుంచి అలసట ఎరుగనట్లు పువ్వులా నీలపుపైజామాపేసుకొని, కురులైనా చెదరకుండాదిగటమే—సోవియట్ రోదసీయాత్రా విజయాలకు మకుటప్రాయికమైంది.

[మిగతా 4 వ పేజీలో]

కథానిక

పరాజితుడి వేదన

కర్రా సోమశేఖరం

చేతులో పెట్టె బెడ్డింగు పట్టుకుని ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ బయలు దేరాడు శంకర్ ఇంతలో టాక్సీ పార్ అనడంతో నేపరాధ్యానముగా "సారీ జీ" అనేశాడు పాపం ఇంతలో ఆలోచనలకు అంతరాయం కలిగించడంతో నే చేతులో వున్న పెట్టె బెడ్డింగు బరువని తోచింది శాలోలు. వెంటనే "టాక్సీ" అనిగట్టిగా కేక వేయడ తోనే టాక్సిని వెనక్కు తీసుకొచ్చేడు డ్రైవర్. నిజం చెప్పాలంటే మరణమహాపట్టణ మంతా గాలిస్తే చూద్దామంటే మచ్చుకు తెలుగు మట్లాడే వాడు ఒక్కడూకనపడడు. కానీ అందరికీ తెలుగు కొంచెం కొంచెంగా వచ్చు ను. నైగా ఎంతోమంది ఆంధ్రులు అచ్చట నివసిస్తుంటారు. ఏమైతేనేం చూద్దానికి ఆంధ్రుడిలా కనుపించేడు కాబోలు డ్రైవరు. దాంతోఏదో చెలికి తీరినట్లుగా టాక్సీ ఎక్కి కూర్చున్నాడు శంకర్. "బాబూ ఎంతవరకూ పోవాలి" అని అడగడంతోనే "రియోశేఫ్" అడయార్ అని సమాధాన మిచ్చేడు శంకర్. బాయవేగ, మరోవేగాలను కూడా అధిగమిస్తోందా అన్నట్టుగా పోతోందా టాక్సీ. పది నిముషాలు తిరిగేటప్పుడ కల్లా తను చేరవలసిన చోటికి చేరుకున్నాడు. మీటరు ఛార్జీ టూరు పీస్ పార్ అనడంతోనే రెండు రూపాయలు చెల్లించేడు శంకర్. "థాంక్యూ" అంటూ సాగిపోతోతూండగా. వెనక్కు పిలిచి ముదలియార్ థాంపాండు ఎక్కడ అని వచ్చీరాని అరవంలో అడగడంతో వాడు చిరునవ్వు నవ్వుకుని అడిగినవాడు స్వచ్ఛమైన ఆంధ్రుడని పసిగట్టి, ప్రక్కవీధిలో చిగురి థాంపాండు సార్ అని తెలుగులో సమాధాన మీయడంతో బ్రహ్మానంద భరితుడయి పెట్టె బెడ్డింగు పుచ్చుకు త్వరత్వరగా నడక ప్రారంభించేడు శంకర్.

అప్పటేవరు క్లాక్ 10 గంటలు మాచిస్తోంది. ఎండ మిండుగా కాస్తూండడం వల్ల వెత్తిమాడుతోంది, మీంచేస్తాడు ఇంతో వందగజాలు నడుస్తే తను వెళ్ళవలసిన చోటికి వెళ్ళవచ్చు, అరోజు ఆదివారము కావడంతో హోటళ్ళకు తీరిగా భోజనాలకు పోయేవాళ్ళు పోతున్నారు ఈలపాటలు పాడుకుంటూ హోటళ్ళనుండి కారేజులు పట్టుకుపోతున్నారు. మార్నింగు షోలకు పోయే వాళ్ళు, పలు పలు విధములుగా రోడ్డు నిండాజనం, బస్సుస్టాప్ లో జనం ఎక్కడ చూచినా జనమయం. ఇటువంటి మహత్తరమైన దినంనాడు శంకర్ తన పరిస్థితిని తనే నిందించుకోసాగాడు. త్వరత్వరగా అడుగులు వేయసాగాడు. ఇంకా కొద్ది దూరంలో తన గమ్యస్థానము ఇలాగైతేనేం థాంపాండు దగ్గరకు వచ్చేడు. థాంపోండు గేటుకు "బీవేరు ఆఫ్ డాగ్సు" అని కట్టబడి ఉండడంతో ప్రక్కనే ఉన్న బెల్లు కొట్టేడు. గేటు తెరుచుకోడమే తడవుగా తన జైబులో ఉన్న ఇంటినంబరు ప్రకారం వెనకాల ప్రేశిలో ఉన్న తన మిత్రుని గది దగ్గరకు నడిచి అది తాళంవేసిఉండడంతోనే గుండె జారినంత పనయింది. తన గ్రహస్థితి తానే నిందించుకోసాగాడు. ఏదో పరిపరి విధములు ఆలోచనలుపాగించేడు "గది తాళీవేళాడా, అసలీ మధ్యన కలవడం మానేశాను ఊళ్ళోనే లేడేమో" అని ఏవేవో ఆలోచనలు చేసుకుంటూ బెడ్డింగు క్రిందపేసి దానిమీద కూర్చున్నాడు శంకర్. ఇంతలో "ఏరా బ్రదర్ చిరకాల దర్శనం. ఊరకరారు మహానుభావులని పెట్టె బెడ్డింగు పుచ్చుకుని తయారయ్యావు ఏమైనా ఉపద్రవం ముంచుకొచ్చిందా ఏమిటి, ఏమైనా ఉద్యోగం దొరికిందా, మీ అత్త బావ కులాసాయేనా" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు సుధాకర్ "అబ్బబ్బ ఏమిటిరా అన్ని ప్రశ్నలు ఒక్కసారి వేస్తే ఇదేమైనా కేసు రికార్డునుకున్నావేమిటి సరే అన్నీ సావకాశంగామాట్లాడుకుందాము. ముందు గదితలుపులు తియ్యి" అన్నాడు శంకర్. ఒరే సుధాకర్ అదేమిట్రా అలా పోతున్నావు" "అవునురా ఈ గదిలోనుంచి వెనక వెంపుకు మారాను రా నాతోటి"అంటూ సుధాకర్ ముందుకు సాగి గదితలుపు తీసి గదిలో ఇద్దరు ఆసీనులయ్యారు.

"ఒరేయ్ సుధాకర్ ప్రస్తుత పరిస్థితిలో నువ్వు నన్నేమీ ప్రశ్నలు వేసి చంపకు నిలకడమీద అన్నీ నీకే తెలుస్తాయి. లేకపోతే నేనేవేస్తాను ప్రస్తుతం నాకు మాతం ఐంకా ఉద్యోగం దొరకలేదు మూడొంతులు ఈనెలాఖరులోపల రావచ్చు" "సరే గాని భోజనం టేసా దాముండు" అనడంతోనే అబ్బె బ్బె భోజనమయిందిరా" "ఎక్కడ రా బ్రదర్ భోంకకు" అని బలవంతం చేశాడు సుధాకర్. "అరే నిజమురా మాబావగారి ట్రోల్" అన్నాడు శంకర్." ఓ ఐసీ అక్కడ నుంచే మన్యు వేరుగా వస్తున్నావన్నమాట అయితేపరిస్థితంతా అవగాహనమైంది రా. బ్రదర్ జీవితంలో మానవుడికి ఎన్నో అగాయాలుంటాయి అఆశయాలన్నీ నెరవేరాలనే ఉద్వేళ్ళూరుతూంటాడు, కానీ అటుపైన భగవత్ సంకల్ప, మన అచ్చష్టం. కలిసొస్తే మనం పనిని చేసినా తిరుగుడదు. ప్రతి మనిషికి అనుకున్న ఆశయాలు నెరవేరుతే ఇంకా ప్రపంచము, ఈ సృష్టి లీలా సాగా అనే హోదాలు అన్నీ అవసరం లేదు మానవుడు మాతన సృష్టిని కల్పించటం కోసం విద్యార్థి దశ నుండి తోనే వింత ప్రదేశాలకు పోతాడు వట్టి చేతులతో తిరిగి వచ్చినపుడు తన దురదృష్టాన్ని నిందించుకుంటాడు. అనుకున్న అవకాశం కాస్తా చిక్కితే బ్రహ్మానంద పడతాడు. ఆదేనా జీవిత రహస్యం. అందితే తియ్యన అందక పోతే పుల్లన ఇటువంటి పరిస్థితుల్లో నాఅనేవాళ్ళు కనుపిస్తే వాళ్ళవంచనపడి తిని తిరుగుతూ కాలక్షేపం చేసే వాళ్ళు కొందరుంటారు బ్రహ్మచారి అయితే రెండు మూడు నెలలు పవ్వక్కీ లోటు చేయదు అలా ఉంటూంటాయి పరిస్థితులు. ఒరే బ్రదర్ నీకంటె రెండు నెలలు ముందుగా ఉద్యోగంలో ప్రవేశించేను. నువ్వు కొద్ది రోజులలో ప్రవేశిస్తున్నావు అంతే గదరా తేడా ఏమైనా మనగమ్య స్థానం ఒకటేకదరా బ్రదర్. అయినా జీవితంలో ఒకరిని ఆశ్రయించినంతకాలం, ముఖ్యంగా నిరుద్యోగిగా బంధువులతో ఉన్నప్పుడు వచ్చే ఇక్కట్టులు, ఇబ్బందులు చెప్పనలవికాదురా బ్రదర్. లోక సహజంరా బ్రదర్ అలోక సహజం. ఎంతో అప్యాయంగా చేరదీస్తారు. పదయినా ఉద్యోగం దొరికితే దాంట్లో సగమిస్తే వాళ్ళమటుకు వాళ్ళకు సుముఖంగా ఉంటుందని భ్రమ. ఉద్యోగం దొరకడం ఆలస్యమవుతే నీ దోవ నువ్వు చూసుకోఅంటుంది పాడు ప్రపంచం. వట్టేటిలో నావ ముంచినట్లు నిజంగా బంధువులతో మమత మమకారం పెంచుకోవాలంటే దూరాన నుపలు తూచుట్టం చూపుగా తరచువెళ్ళినపుడే మనకుండవలసిన గౌరవముంటుంది. లేకపోతే నాస్తి. ఎంత ఉద్యోగం చెయ్యకపోతేమాత్రం మనిషికి ఆత్మగౌరవమనేది ఒకటుందికదా ఆ మాత్రమైనా శంకించకుండా నిలువ నీడ లేకుండా త్రోసిన వాడు వాడూ ఒక మనిషేనా. మమత లేని మనిషి మనసూ ఒక మనసేనా వాడు దెయ్యాల మట్టి. ప్రతి వ్యక్తిని ఇంత పెద్ద పట్టణాలలో కూర్చొని కులుకుతూ కూనిరాగాలు తీస్తూ కూర్చోవాలని ఉంటుందా, ఏదో కాలుగు రాళ్ళు తెచ్చుకొని చన్నీళ్ళకు వెన్నీళ్ళు సాయంగా ఉందామనే ఉంటుంది కాని భగవంతుడిరేఖ ప్రకారం జరుగవరసిందే గాని ఇందులో మన ప్రమేయమేమీలేదు. దోసిలిరిండా డబ్బు పుచ్చుకొని ఇదిగో డబ్బిని ఇస్తూంటే ఎక్కడలేని మమత పుట్టుకొస్తుంది ఈ పాడు ప్రపంచానికి. అవును అదే నిజమే మకరజాల ముంగేనే గదా తుమ్మెద రావడం సహజంగా నిరుద్యోగిగా పట్టెడన్నం పరాయి ఇంట్లో తింటున్నాడూ అంటే ఆత్మాభిమాన మున్న ప్రతివాడు నిత్యం బాధపడుతూనేఉంటాడు. ఇటువంటి సహజ వాత్సల్యపూరిత మానవ హృదయాలను భగవంతుడు చిల్లులు పొడిచి వారి హృదయాలలో ఉన్న మమత నంతా ద్రవింప చేసాడేమో ననిపిస్తోంది పాడు ప్రపంచం. డబ్బుతోనే ప్రపంచం డబ్బుంటేనే మానవుడు "ఫీ"అని ఎంతో ఆవేశంతో పెద్ద లెక్చర్ దంచేశాడు సుధాకర్.

అదంతా వింటూ బొట బొట కండ్లనుంటనీరు కారుస్తున్నాడు శంకర్ సుధాకర్ అది చూసి "ఒరే బ్రదర్ కండనీళ్ళు పెట్టుకుంటున్నావా" "ఆవేళ పడకు సుధాకర్ ఎవరి ఖర్మకు ఎవరు బాధ్యులు ఈ పరిస్థితిలో ఇక్కడకు రావడ లో నువ్వు నన్నాపార్థ చేసుకుంటున్నావు నిజంగా చెప్పాలంటే నేను బావ ఒక కంచంలో తిని ఒక్క మంచం మీద పడుకునే వాళ్ళరా బ్రదర్ అలా ఒక నెలకాదు, రెండు నెల్లు కాదు, ఒక పుష్కరం ఏళాటిదో గాని ఈ బంధం అలా అల్లుకు పోయింది. కాని అటువంటి విడదీయరాని బంధాన్ని విడదీయలేక మొదలంటా నరికివేయ బడిందిరా బ్రదర్ నిజంగా ఆలోచిస్తే ఇదంతమహా ఎట్టణంలో వాడు సంపాదించేదెంతరా వాడికా పిల్లలు. పెళ్ళాం,తల్లి, ఇందరిని పోషిస్తూ వాళ్ళతో పాటు నాకు కూడా ఒక్కపంతు పాలు అన్ని విషయాల్లోమా పంచుతూండాలి అలా ఎంతకాలం గడుస్తుందిరా బ్రదర్, ఏదో కాలుగు నెలలు గడిచింది దానికి తోడు అతని చుట్టూ ఉండే వాతావరణ పరిస్థితులు కూడా నన్నీస్థితికి తీసుకొచ్చాయంటే నమ్ము మైగా అతని భార్య గర్భిణీ ఎన్నో మందులూ మాకులు పాపం ఎంతబాధ పడిపోతుడున్నారా భగవంతుడికి ఒక్కడికే తెలియాలిరా బ్రదర్. భగవంతుడికి ఒక్కడికే తలియాలి. ఇటువంటి పరిస్థితుల్లో అతనికేం చెయ్యాలో తోచలేదు. అప్పులు కూడా దండిగానే ఉన్నాయన్నట్టు ఊహామాత్రాన్నగ్రహించేను. ఎంతకంతకే మనిషికి మనిషి బరువన్నట్లు పాపం చెప్పలేక చెప్పలేక తన ఇల్లు ఖాళీ చేయమని చెప్పేడు అటువంటి వాడి మనస్సు ఎటువంటిదో ఒక్కసారి ఊహించరా బ్రదర్ కానీ ఒక్కటి నిజం ఎన్నో ఆశలు పెట్టుకుని ఉద్రూతలూగి ఏదోసంపాదించి ఇంటా బయటా ఏదేదో సరదా చేద్దా మనుకున్న ఆశలన్నీ అడియాసలయ్యాయిరా బ్రదర్. ఇటువంటి పరిస్థితుల్లో నువ్వే కనపించేవు నీదగ్గరకు వచ్చాను" "నా దగ్గరకు వచ్చేవు బాగుంది ఇప్పుడే కాదు ఎప్పుడూ నేనుఅభ్యంతరం పెట్టను తొలిలో మదరాసు వచ్చినపుడే నేను నిన్ను అడిగాను మనమిద్దరం కలిసుంటామని నేనేదో నిరుద్యోగి నని మనమిద్దరమూ కలిసుంటేనావెంట తెచ్చినడబ్బు అయి పోతు దని ఊహించావుకాబోలు కానీ నేనంత చెరిపివాణ్ణికాదు బ్రదర్ ఒచ్చిన కొద్దిరోజులకల్లా ఇక్కడ కొంత

(మిగతా 8వ పేజీలో)



అలబామా రాష్ట్రం హంట్స్‌విల్లీలోని మార్షల్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌లో శాటరన్ రోడసీ వాహక క్షిపణులను అమరుస్తున్న దృశ్యం శాటరన్ క్షిపణులు 18 లక్షల పౌనుల పీడనతో పని చేస్తాయి పెక్కుమంది రోదసీ యాత్రికులు ఏకకాలంలో అంతరిక్షయానం చేయడానికి ఉపకరించే క్షిపణిగా శాటరన్‌ను రూపొందిస్తున్నారు.

మొక్కలను "పారదర్శకంగా" మార్చే పరమాణు పదార్థాలు

పరమాణు శక్తి శాంతియుత ఉపయోగాలను గురించి జరిగిన పరిశోధనవల్ల లభించిన కొన్ని ఫలితాలు కారణంగా అమెరికాలో ఒక్క రాష్ట్రంలోని రైతులే 1,00,000 పౌనుల ఫాస్ఫేట్ ఎరువులు పొదువు చేయగలిగారు. అమెరికా అణుశక్తి కమిషన్ ఈ విషయం ఇటీవల వెల్లడించింది.

రేడియో ధార్మిక అణువులు, లేక రేడియో ఐసొటోపులు మొక్కలను "పారదర్శకం"గా చేస్తవి ఇందువల్ల పరిశోధకులు మొక్క కడుపులో ఏమి జరుగుతున్నదో "చూడ"గల్గుతారు ఎరువులోని వివిధ పదార్థాలు మొక్కలో ఏమి పనులు చేసేది తెలుసుకొనటానికి అందువల్ల అవకాశం లభిస్తుంది అప్పుడు ఎరువులను వృధాకాకుండా ఉపయోగకరంగా వాడుకొనే పద్ధతులను తెలుసుకొనవచ్చు

భాస్వరం, కొబాల్టు లేక ఇనుము వంటి లోహాలు వంటి సాధారణ మూలద్రవ్యాలకుగాని, పదార్థాలకుగాని రేడియో ధార్మిక గుణాన్ని కల్పిస్తారు. అట్లా కల్పించిన వాటినే రేడియో ఐసొటోపులు లేక రేడియో ధార్మిక అణువులు అంటారు. సాధారణంగా అణుశక్తి ఉత్పాదక యంత్రంలో వీటికి ఈ గుణం కల్పిస్తారు.

వీటివల్ల ట్రేసర్ అనబడుతున్న ఒక పద్ధతి సాధ్యమైంది ఈ పద్ధతి ఈనాడు ప్రపంచంలో విస్తారంగా ఉపయోగంలో ఉన్నది. రేడియో ఐసొటోపునుంచి వెలువడే రేడియేషన్ "గుర్తు"గా ఉపయోగపడుతుంది. రేడియేషన్‌ను కనిపెట్టే సాధనం ద్వారా ఇది జంతువుల కడుపులోగాని, మొక్కల్లోగాని తిరుగుతున్నప్పుడు దాని ఉనికిని గుర్తించవచ్చును ఉదాహరణకి ఎరువులో రేడియో ఐసొటోపు పెట్టామనుకుందాము. దాని గుర్తుతో ఆ ఎరువు ఈ గుణం కల్పిస్తారు

వీటివల్ల ట్రేసర్ టెక్నిక్ అనబడుతున్న ఒక పద్ధతి సాధ్యమైంది. ఈ పద్ధతి ఈనాడు ప్రపంచంలో విస్తారంగా ఉపయోగంలో ఉన్నది. రేడియో ఐసొటోపునుంచి వెలువడే రేడియేషన్ "గుర్తు"గా ఉపయోగపడుతుంది. రేడియేషన్‌ను కనిపెట్టే సాధనం ద్వారా ఇది జంతువుల కడుపులోగాని, మొక్కల్లోగాని తిరుగుతున్నప్పుడు దాని ఉనికిని గుర్తించవచ్చును. ఉదాహరణకి ఎరువులో రేడియో ఐసొటోపు పెట్టామనుకుందాము. దాని గుర్తుతో ఆ ఎరువు మొక్కలో ఏ విధంగా తిరుగుతుందో గుర్తించి, కావలసిన పరిశీలన జరుపవచ్చును.

కాగా ఈ ఐసొటోపులనుంచి వెలువడే రేడియేషన్ మొక్కకు ఏ విధమైన దుర్గుణాలు కల్పించదు. "సూక్ష్మగ్రాహక శక్తి గల సాధనాలకి ఇవి స్పష్టంగా కనిపిస్తుంటవి. ఈ రకమైన పరిశీలన అవకాశం లభించిన తరువాత, మొక్కలు ఆహారాన్ని తీసుకునే తీరును గురించి ఉన్న పాత భావాలలో కొన్ని పూర్తిగా మారిపోయినవి.

ఉదాహరణకి, మొక్కలు తమ ఆహారాన్ని ప్రధానంగా వ్రేళ్ళద్వారానే తీసుకొంటవని బహుకాలంగా ఉన్న నమ్మకం. కాగా మొక్కకి ఈ పనిలో వ్రేళ్ళు ఎంత ఉపయోగమో ఆకులూ రెమ్మలు కొమ్మలుకూడా అంత ఉపయోగమైన సాధనాలని ఇటీవల పరిశోధనవల్ల తేలింది.

ఏన్నెండేళ్ళ వయస్సుగల ఒక యాపిల్ చెట్టు ఆకులన్నీ కలిసి వాటి ఉపరితల విస్తీర్ణం పది సెంట్లు (ఎకరంలో పదోవంతు) కాగా ఉంటుందని అంచనా వేశారు ఈ ఆకులన్నీ వ్రేళ్ళవలెనే ఆహారాన్ని సేకరించగల పని తెలిసినకనుక ఎరువును చెట్టు ఆకుల మీద, కొమ్మలమీద అంటూ పల్లవచ్చును. చెట్టు లో దెచుట్టూ వేలలో పరచు కొంత వృధా అవుతు దని కొన్ని సందర్భాలలో వ్రేళ్ళకు అంత బాగా తేరదనీ ఇందుకు ఎక్కువ ఖర్చు అవుతు దని పరిశీలనవల్ల తేలినట్లు అణుశక్తి కమిషన్ తెల్పింది

మొక్కలు సూర్య రశ్మిలోని శక్తి ఉపయోగకరమైన ఆహారంగా మార్చుకొనే ప్రక్రియని "కిరణ జన్య సంయోగ క్రియ" (ఫొటో సింథసిస్) అంటారు. దీనిలోని ప్రాథమిక క్రియలు కొత్త పరమాణు పరిశోధన పద్ధతులకు లొంగి వస్తున్నట్టు (అంతుబడుతున్నట్లు) కనపడుతున్నది.

ఈ కిరణ జన్య సంయోగ క్రియలో జరిగే చాల క్రియలలో కొన్నింటిని లేదా రేటరీ పరిశోధన నాళికలో తయారు చేయటం ఇప్పటికే సాధ్యమైంది. ఈ ప్రాథమిక ప్రక్రియ రహస్యాలు చాల వరకు అంతు బట్టినవని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

అమెరికా అణుశక్తి కమిషన్ జీవశాస్త్ర విభాగం మాజీ అధిపతి డాక్టర్ పాల్ బి. పియర్సన్ దీని విషయంలో భవిష్యత్తులో రాగల పరిణామాలను గురించి ఇట్లా చెప్పారు:

"ఇప్పటివలె మానవుడు తనకు కావలసిన పిండి పదార్థాలు, చక్కెర, కొవ్వు, మాంస కృత్తులు వంటి పోషక పదార్థాల కోసం చెట్లమీద ఆధార పడవలసిన అవసరం భవిష్యత్తులో తగిపోవచ్చును వీటిని పెద్ద ఎత్తున రసాయన ప్రక్రియల ద్వారా కృత్రిమంగా సృష్టించటం సాధ్య పడవచ్చును."

పోస్టాఫీసులో...

[8 వ పేజీ తరువాయి]

ప్యాకెట్ బ్యాగ్ ఫీ అయా!'

'అచ్చా....అచ్చా—అరే—బాప్ రే కేమ్ పోగయినా—ఖాసీ.... మెరే మని అర్డర్ కీ ముహర్ లావో....

'ధన....ధనధన, ధనధన' .... కిటికీ చప్పుడు.

'పంతులూ కారటు కావాలె....'

'ఏటి బాబూ....పోస్టాఫీసు తెరిచే టైమ్ గాలేదంటే?!'

'అయితే తెరుస్తాము గదటయ్యా.... వాడావుడి మీరూనూ....

కిటికి కవాటాలుకిర్రుమనే చప్పుడు. కౌంటర్ లో కౌంటు చేయలేనంతమంది జనం....వరండా రేకులపై వర జల సరంగాల ఇంపైన స్వనం....గుంపును గుర్తించిన గుమాస్తా గురువాధం గుండెల్లో గుబులు.... కానీ తప్పదు....

'ఇవాటు బుకె కాలీ ప్లీజ్....సాగదీస్తూ ఒకి దిల్వ రొట్టెలాంటి మొహం మూలుగు....

'నెక్స్ట్ కౌంటర్ ప్లీజ్ .... మీకేం కావాలి....మీకే....'

'మూడు కార్డులు, రెండు ఇంగ్లాండు కవర్లు....(ఇన్ లాండ్ కొచ్చిన జాగ .... బదులు పైన సలిళ్లలారు .... ఒక ఎక్స్ప్రెస్ బిల్ల ....

'ఆగవయ్యా మహాత్మా....నువ్వైతే పారాయణం చేస్తున్నావు గానీ .... యిక్కడ నా బుర్రలో అన్ని ఎలా యిముడ్కుకొనేది....'

'హాలో....హాలో....హాలో....హాలో.... ఎక్స్ఛేంజ్!....హాలో .... హియర్ టు టైన్ వినివో—చేక్ ఎకాల్ ప్లీజ్....ఒక కాలండీ....అవును....అవునూ.... అ.... టు టైన్ వినివో.... కాల్ టు ప్రైవేట్ బ్యాండ్ ....ప్రైవేట్ బాండ్ టైన్ ప్రీ ఫోర్ టూ ఫోర్.... అవును ఫోరే .... పీ పీ పిచ్చేశ్వరావు....హాలో....బుకింగ్ చేస్....ఏంటో యింటరప్టన్....ఉహూ.... ఉహే....

'గివ్ మీ టూ ఫోల్డర్స్ ప్లీజ్!' .... ఫోల్డర్స్....ఇవ్వాల్సిందు లోచ్చి వ తిప్పలు....రెండు ఫోల్డర్లకు పది రూపాయలనోటు....

'ముప్పై రూపాయల పది పైసలకు మని ఆర్డర్ కమీషనెంతేటి బాబూ!?

'అరవై పైసలు...'

'అంతమటి మండి పోయేలా చేప్తా నాటికి ఎక్స్పెన్సెడ్.... కే.... నథింగ్ డ్యూప్లీజ్....అ....విష్టాన్నా యిందాకటి మాకాలు తీసుకోమంటారా ఏహో.... యివ్వండి.....

హల్లో.... పిచ్చేశ్వరరావ్! ....నేనూ గంగయ్య మాట్లాడుతూంటం.... అదే మన అమ్మాయి పెద్దదిరా....అమ్మాయి .... రాధ రాధి....కృష్ణమూర్తితో పారిపోఇందిరా హైదరాబాద్.... హైదట్లో కాపురాయి. ఆ.... జాగ్రత్త .... నేనొస్తా దెనకాల ఏమీఅనకోకు.... కాలంమారిందిరా ఖ్యాంక్యూ వన్ లేబుల్ ఆల్సో....అరే హి హి....గవ్ మి గమ్ బాటిల్ ఫర్ టెప్....అతుక్కోడం లేదండీ....అబ్బే ....'థ్ యూడోంట్ మైండ్ ....'

గుమాస్తా గురువాధం (స్వగతం) ....మాకిచ్చే యఫ్ యస్. సీ యే .... మీకు గం బాటిల్సుకు చాలదు ....మ్ బాగానేఉంది....?

గమ్ బాటిల్ పని అయిందిగా .... యిక అటు పారేసి పోయినా జేపికర్ ఎక్ అండర్ దేశీయ్ పత్ర దీజియే....బార్ ఉనే రిజిస్ట్ స్టాంప్ ఫీ .... రసిద్ తలబ్ పర్సా....'

'జీ! బహుత్ ఖుత్రియా....అరె అల్లా ....అరె అల్లా....థోడా పర్సాటాక్ జేకే వాస్తేతాగాబార్ సూయీ దీజియేగాతో బడీ మెహర్ బానీ.....

తాగా, సూయీ చేసేకేవాస్తే ఏ బనియాకా దుకాన్ సహీ మాల్వీపాబ్ ఘర్ జాకె సీకర్ లాయియే.. ....

"అరే... ఉత్నా గరమ్ మత్ హో బేటా .... అచ్చా ..... అచ్చా బుఢే ఆద్మీహూం...."

"మిస్టర్ గురునాథ్! వాటీజ్ దిస్ ఐబిల్ లాడ్ ఎకంప్లెంట్ అగైనిస్ట్ యువర్ పోస్టాఫీస్..... చూడండి..... ఎక్స్ప్రెస్ డెలివరీ కవర్ కదా.... వెబ్ వాడలో మొన్న వేసారు....ఈ రోజు అందింది....మూడు రోజులుటండీ.... ఎక్స్ప్రెస్ డెలివరీ అని పేరు పెట్టడం ఎందుకూ...."

"ఎక్స్ప్రెస్ డెలివరీలంటేమీకుఅసలు మొరలుకే అర్థం కాలేదు మాస్టారూ.... మీ లెటర్ కోసం స్పెషల్ సర్వీసుఎక్కడ వేస్తారండీ.... లెటర్ డెలివరీలోనే మేము త్వరపడేది.... ట్రాన్సిమిషన్ అంతా మిగతా లెటర్లతోటే... "

ఫిర్యాదు కోసరం వచ్చిన పిచ్చిమనిషి తన యింగ్లీషు భాషాపాండిత్యానికి, తనలోనే పిచ్చినవ్వు....ఎన్ని తప్పులున్నా కప్పుతుంది. నవ్వు.....

"హాలో....హాలో....అ....హియర్ టూ టైన్.... అవునండీ....టూ టైన్ కాలా....జస్ట్ ఎ మినిట్ ....అ.... గో ఆన్ ప్లీజ్....విజయవాడా వన్ థిరో సెవెన్ టూ.... ఐజక్ త్రి ఫోర్....అ.... పీ.... పీతాంబర్ దాస్ జీ.... ఓకే.... కీరియల్ నెంబర్ ఫోర్ త్రీ పి పే

(మిగతా 8 వ పేజీలో)

వ్యవసాయ విజ్ఞానం

ఎక్కువ దిగుబడినిచ్చే క్రొత్తరాగి (చోడి) వంగడం

కోయ బత్తూర్ నందుగల చిరుధాన్య పరిశోధనా క్షేత్రమందు కొన్ని సంవత్సరముల మేర వృక్షశాస్త్రజ్ఞులు చేసినకృషి ఫలితంగా ఎక్కువ దిగుబడినిచ్చే క్రొత్త రాగి వంగడ మొకటి సృష్టించ బడింది. దీనికి కో. 6 అని పేరు పెట్టారు ఈ వంగడం ఎకరాకు దాదాపు 1800 పౌనులు దిగుబడి నిస్తోంది అలాగే 6 000 పౌనులు గడ్డినిస్తోంది అయితే ఈ వంగడం 120 రోజులలోనే కోతకు వస్తుంది.

మే, జూన్ మాసాలలోనాటి ఈ కో. 6 రాగి వంగడపు పైరుకు నీరు పెట్టి పండించ వచ్చు! అలాగే వేసవి కాలపు పైరుగా డిసెంబరు జనవరి మాసాలలో నాటువేసి నీరుపెట్టి పండించ వచ్చు. ఇందుకుగాను ముందు నారు మడి పెంచాల్సి వుంటుంది. ముఖ్య ఋతువులో పండించే పైరుకుగాను మే మాసంలోనూ, వేసవి కాలపు పైరుగానుడిసెంబరులోనూ నారు మడి పోయవచ్చు!

నాటిన తర్వాత ఒక మాసంరోజులకు 40 పౌనుల నత్రజనినిచ్చే గసాయనికపు రేరువులను. నాటుటకు ముందు వేసిన 10 బండ్ల పశువుల ఎరువుకు తోడుగా ఎకరా మడికి వేసినపుడు అత్యధిక దిగుబడి లభించగలదని యీ పరిశోధనలు తెలుపుతున్నాయి.

ఈ క్రొత్త వంగడపు రాగులు తెల్లగా వుంటాయి. అంపగాకుండా యితర రకాలకంటే యీ రాగుల ఆహార విలువ ఎక్కువ ని తెలుపుతున్నారు.

ఈ కో 6 వంగడాన్ని ప్రయోగాత్మకంగా నండించ దలచిన రైతులుమిట్టెట్ స్పెషలిస్టు కోయంబత్తూరు అగ్రికల్చర్ కాలేజి అండ్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్, కోయంబత్తూరు మ ప్రాసు రాష్ట్రం లను చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

జీడిమామిడి (గోళంబి)ని పెంచిన జేబునిండా డబ్బే!!

మన దేశపు జీడిపప్పుకు యితర దేశాలలో మంచిగిరాకీ వుంది పశ్చిమదేశాలకి జీడిపప్పు ఎగుమతులు ఆయేటి కాయేడు హెచ్చవుతున్నాయి. ముఖ్యంగా తూర్పు యూరపు దేశాలకు 1961 సంవత్సరంలో 4, 00 టన్నుల జీడి పప్పు ఎగుమతి చేయగా, 1962 సంవత్సరంలో దాదాపు 7,900 టన్నుల జీడిపప్పు ఎగుమతి చేయబడింది. ఇక ఈ సంవత్సరంలో యీ ఎగుమతులు మరింత ఎక్కువగా జరుగుటకు పెక్కు అవకాశాలున్నాయి.

ఈ మధ్య 'సీయాటిల్'లో జరిగిన అంతర్జాతీయ ప్రదర్శనలో మన జీడిపప్పు మచ్చలను చూసిన ప్రతివారూ, ఎంతో మెచ్చుకొని, దాని వివరాలను గురించి తెలుసుకోటానికి ఎంతో ఉత్సాహ పడ్డారు.

జీడి మామిడి తోటలు పెంచేవారలకు ఇది మంచి అదను. విదేశాలలో మన జీడిపప్పుకు నుంచి గిరాకీ పున్నప్పుడు జీడిపప్పుకు మంచి ధర వుంటుందనే విషయంలో సందేహం లేదు, అందుచేతనే ప్రతియొక్క జీడి మామిడి చెట్టు నుండి అత్యధిక దిగుబడి సాధించటానికి జీడి తోటల యజమానులుబాగా కృషి చేయాలి. జీడి మామిడి పెంచటానికవకాశములున్న చోటుంటెల్ల జీడి మామిడి మొక్కలను పెంచిన, ఆ రైతు లదు చేతినిండా డబ్బే!

క్రొత్తగా జీడి మామిడి తోటలు వేయదలచుకున్నవారికొకసలహా! "గుత్తియంటు"జీడి మామిడి మొక్కలు, విత్తనాలను నాటి పెంచిన మొక్కలకంటే, ఎక్కువ దిగుబడి నిస్తాయి. కాబట్టి గుత్తియంటు మొక్కలనే నాటుట మంచిది. గుత్తియంటు మొక్కలలో దాదాపు నూటికి 75 వరకూ మంచి చెట్లుగా పెరుగుతాయి.

'గుత్తియంటు' కట్టుట చాల సులభమైన పని. ఈ పద్ధతి వివరాలను మీ ప్రాంతీయ వ్యవసాయ శాఖాధికారుల దగ్గరనుంచి తెలుసుకోవచ్చు!

జీడిమామిడి (గోళంబి)ని పెంచిన జేబునిండా డబ్బే!!

మన దేశపు జీడిపప్పుకు యితర దేశాలలో మంచిగిరాకీ వుంది పశ్చిమదేశాలకి జీడిపప్పు ఎగుమతులు ఆయేటి కాయేడు హెచ్చవుతున్నాయి. ముఖ్యంగా తూర్పు యూరపు దేశాలకు 1961 సంవత్సరంలో 4, 00 టన్నుల జీడి పప్పు ఎగుమతి చేయగా, 1962 సంవత్సరంలో దాదాపు 7,900 టన్నుల జీడిపప్పు ఎగుమతి చేయబడింది. ఇక ఈ సంవత్సరంలో యీ ఎగుమతులు మరింత ఎక్కువగా జరుగుటకు పెక్కు అవకాశాలున్నాయి.

ఈ మధ్య 'సీయాటిల్'లో జరిగిన అంతర్జాతీయ ప్రదర్శనలో మన జీడిపప్పు మచ్చలను చూసిన ప్రతివారూ, ఎంతో మెచ్చుకొని, దాని వివరాలను గురించి తెలుసుకోటానికి ఎంతో ఉత్సాహ పడ్డారు.

జీడి మామిడి తోటలు పెంచేవారలకు ఇది మంచి అదను. విదేశాలలో మన జీడిపప్పుకు నుంచి గిరాకీ పున్నప్పుడు జీడిపప్పుకు మంచి ధర వుంటుందనే విషయంలో సందేహం లేదు, అందుచేతనే ప్రతియొక్క జీడి మామిడి చెట్టు నుండి అత్యధిక దిగుబడి సాధించటానికి జీడి తోటల యజమానులుబాగా కృషి చేయాలి. జీడి మామిడి పెంచటానికవకాశములున్న చోటుంటెల్ల జీడి మామిడి మొక్కలను పెంచిన, ఆ రైతు లదు చేతినిండా డబ్బే!

క్రొత్తగా జీడి మామిడి తోటలు వేయదలచుకున్నవారికొకసలహా! "గుత్తియంటు"జీడి మామిడి మొక్కలు, విత్తనాలను నాటి పెంచిన మొక్కలకంటే, ఎక్కువ దిగుబడి నిస్తాయి. కాబట్టి గుత్తియంటు మొక్కలనే నాటుట మంచిది. గుత్తియంటు మొక్కలలో దాదాపు నూటికి 75 వరకూ మంచి చెట్లుగా పెరుగుతాయి.

'గుత్తియంటు' కట్టుట చాల సులభమైన పని. ఈ పద్ధతి వివరాలను మీ ప్రాంతీయ వ్యవసాయ శాఖాధికారుల దగ్గరనుంచి తెలుసుకోవచ్చు!

బల్గేరియన్ కథానిక

పల

ఈవారం గ్రహబలం

7-7-1963 మొదలు 13-7-1963 వరకు

గ్రహస్థితి

మిధునంలో రవి, బుధ, శుక్ర, రాహువులు, సింహంలో కుజుడు, ధనుస్సులో కేతువు, మకరంలో వక్రితని, మీనంలో గురువు, ధనుస్సు, మకర, కుంభ, మీనాలలో చంద్రుడు.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

మీకు అధికారుల ఆదరాభిమానాలుంటాయి. తీర్థయాత్రలు, పుణ్యక్షేత్ర దర్శనం ప్రాప్తించును, ప్రయత్నములు క్రమపడకుండా అనుకూలించును. నౌకర్లను పెంచే అవకాశాలున్నవి యంత్రములు. వాహనములు లాభాదేవీలు లాభించును, ఆర్థికస్థితి లోగడకంటె మెరుగుగా ఉంటుంది. పెట్టుబడులకు అప్పులు సహాయ పడతారు. కవుళ్ళు, కడపాలు వ్రాయించడం పూర్తి చేస్తారు. నూతన వస్త్రుల సహకారం భాగ్యం లభిస్తుంది. ప్రయాణాల వల్ల కొన్ని ముఖ్యమైనపనులు పూర్తి అవుతాయి. విద్యార్థుల కృషికి మంచి అవకాశాలు కన్పించును. ధర్మఖర్చులు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో అశ్యాశకు పోయే సమయం కాదు. ఉద్యోగంలో అంతస్తు పెరిగే అవకాశాలున్నవి.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఒక పని పూర్తిచేసి స్థిమితంగా ఉంచామనుకొనే సమయానికి ఇంకొక సమస్య ఎదురౌతుంది. వ్యవహారాలలో కాస్త ప్రయత్నాలకు కొందరు ఆటంకాలు తెచ్చి పెట్టడానికి ప్రయత్నం చేస్తారు. మాటలతో అందరిని మెప్పించగల్గుతారు. బంధువుల శుభ కార్యాలకు ఆటంకాలు వచ్చును. ఇంటనీరింగుకు సంబంధించిన వారికి తీరిక ఉండదు. విద్యార్థులకు శ్రమ పెరుగుతుంది. ప్రయత్నాలు అనుకూలిస్తాయా, లేదా అనే సందేహాలు కల్గుతాయి. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు అశాంతి గల్గించును. మిలిటరీ, పోలీసు డిపార్టుమెంట్లలో చేరదలచుకున్న వారికి అవకాశాలు కన్పించును. పెద్దల దర్శనం చేస్తారు. లలిత కళల యందు ఆసక్తి పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలకు పెట్టుబడి చాలని లోపం కన్పిస్తుంది. ఉద్యోగంలో మార్పులుండవు.

మిధునం

(మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3,)

మీరు పట్టుదలతో కార్యసాధన యత్నాలు చేస్తారు. కాని సమయానికి కుటుంబ చికాకులు, ఆర్థికస్థితి ఆటంకములు కలుగ చేయును. దైవబలంతో చివరికణంలో జయం పొందుతారు. ఎన్ని బాధలు ఉన్నా సుఖంతో పాలకు లోపం రాదు. డబ్బు లావాదేవీలకు సమయం కాదు. వృత్తి వ్యాపారాలు అనారోగ్యం చేయవచ్చు. వారికి ఉపకారాలు చేయుటకు మీకు శారీరక, మానసిక విశ్రాంతి ఉండదు శత్రుజయం కల్గుతుంది. పిల్లలను గురించి చేసే ప్రయత్నాలు అనుకూలించును, వృత్తి వ్యాపారాలలో మీ రనుకున్న ఫలితం పొందలేక పోతారు. ఉద్యోగ ప్రాప్తి కల్గును,

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరు ధనాభివృద్ధిని గురించి చేసే ప్రయత్నాలు అనుకూలించును నూతన మార్గాలలో సంపాదన చేస్తారు విద్యార్థుల ప్రయత్నాలు కలిసివచ్చును. పెట్టుబడులకు పెద్ద మొత్తాలు ఖర్చుచేస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు పూర్తి అవుతాయి. వ్యవసాయపు పనులు మీ బంధువులు, మిమ్ములను ఈర్ష్యతో చూస్తారు. కుటుంబంలోనివారు కూడా మీయందు విరక్తి భావంతో నటిస్తారు. మిమ్ములను గురించి ఎవరు ఏ విధంగా మాట్లాడినా మీరు మాత్రం విసుగుచెందకుండా ప్రవర్తించండి. ఖర్చులకు డబ్బు ఏదోవిధంగా చేతికందుతుంది. అధికారుల వల్ల పనులు జరిపించుకొనుటకు విరివిగా ఖర్చుచేస్తారు. పిల్లల విద్యాభివృద్ధికి శ్రమపడవలసి ఉంటుంది. మీ ఆరోగ్య విషయంలో అశ్రద్ధచేయకండి. వృత్తి వ్యాపారాలలో భాగస్తులతో అంతరంగిక మనస్థాపాలు, అనుమానాలు కలుగుతాయి. ఉద్యోగంలో అనుకోకుండా తెలవు తీసుకోవలసి ఉంటుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఇతరులతో కలసి చేసేపనులు కలసిరావు. స్వబుద్ధితో ఆలోచించి చేసిన పనులు అనుకూలించును. భూములు, గృహముల అభివృద్ధికి డబ్బు ఖర్చు చేస్తారు. విద్యార్థుల ప్రయత్నాలు, ఫలింపు మార్గం కనిపించినా, అనుమానాలు మాత్రం వేధిస్తూ ఉంటాయి. అనవసరపు పనులు కల్పించుకుంటారు, ఆదాయం తృప్తిగా ఉంటుంది. పిల్లలను గురించిన ఖర్చులు పెరుగుతాయి. సంఘ రాజకీయాలలో పోటీలువస్తూ ఉంటాయి. ఎదుటి వారిని మీ మాటలతో కట్టిపేయ గల్గుతారు. పండితులతోను, పెద్దలతోను సాంగత్యం చేస్తారు. చందాలు ఇస్తారు. ప్రయాణాలువల్ల, బంధువుల చర్యల వల్ల అప్పుడప్పుడు కొరంతగా ఉంటుంది వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగిపోతాయి. ఉద్యోగంలో ఉత్సాహముంటుంది.

కన్య

(ఉత్తర 2, 3 4, హస్త చిత్త 1, 2)

దైవంపట్ల వ్యవహారాలలో కొన్ని అనుకొని మార్పులు వచ్చును అధికారులతోను పెద్దలతో దైవసంకల్పములు, పెళ్ళి కార్యాలకు మీరు కార్యత వహించవలసియుంటుంది. పిల్లలపై విద్యను గురించి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతంలో ఇతరులకు ఉపకారాలు తలపెట్టే సమయం కాదు. మాతృవర్గ బంధువులలో అనారోగ్యం చేయవచ్చు. కుటుంబంలో సుఖసంతోషాలు లభించును. వారాంతమందు శుభలేఖలు అందుతాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమకన్పించి వాప్రోత్సాహముంటుంది. ఉద్యోగంలోగడకంటె మెరుగుగా ఉంటుంది.

కుంభం

(ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అనారోగ్యాల కారణంగా పనులయందు ఉత్సాహం, చురుకుతనం చూపలేరు. విసుగుదలకోవంకనిపిస్తుంది. అందువల్ల సాధ్యగా నడవవలసిన వ్యవహారాలు కూడా కుంటుపడతాయి. కుటుంబంలో మిగతావారంతా సుఖంగా కాలం గడుపుతారు. మీకు మాత్రం అతృప్తిగా ఉంటుంది. బంధువులను సంతోషపరచడానికి డబ్బు ఖర్చుచేస్తారు. దూరబంధువుల నుండి అందోళన కల్గించే వార్తలు వింటారు. ఒక ముఖ్యమైన వ్యవహారాన్ని గురించి ప్రయాణం చేస్తారు. సభలలో పాల్గొంటారు. విద్యార్థులకు ఉత్సాహముంటుంది. స్కెచ్యులేషన్ వంటి అయాచిత లాభ ప్రయత్నాలు చేస్తారు. రచయితలకు పత్రికలకు సంబంధించి వారికి ప్రోత్సాహంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో స్థిమితముండదు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఏ పని చేసినా గౌరవానికి ప్రాధాన్యత ఇస్తారు, బంధు పూజ్యత, సంఘ మర్యాదలు పెరుగుతాయి. శుభ పుణ్యకార్యాలలో పాల్గొంటారు. 8, 9 లలో శుభ వార్తలందుతాయి; పెద్దలను కలుసుకుంటారు పాడిపంటలు అభివృద్ధి చేస్తారు. గృహ నిర్మాణాది ప్రయత్నాలకు అప్పుల ప్రోత్సాహ ముంటుంది. రాజకీయ శత్రువులు మీఫోటీకి నిలువలేరు వివాద జయం కల్గుతుంది. సజ్జన సాంగత్యం చేస్తారు. విద్యార్థులకు ప్రయత్నాలు అనుకూలించును. ఆదాయంలో ఇప్పుకోతగిన మార్పులు కనిపించక పోయినా, ఇతరులకు ఆలోట్టు కనపర్చకుండా నటిస్తారు. విందులలో పాల్గొంటారు. వినోద కాలక్షేపం చేస్తారు నూతన వస్తువులు కొంటారు వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో పేరు సంపాదించుకుంటారు.

మీ ప్రశ్నకు జవాబు

రా. రా. రా (అందాపూర్ ఫారం) పై సంవత్సరం వివాహం, పెట్రోలు బంకులో ఉద్యోగం.

వ. ర (కలుకుంట్ల) ప్యాసవుతారు

జె. సూ. నా. రా (గద్వాల్) పరీక్షలో జయంపొందుతారు.

త. శ్రీ. రా (పాల్గిల్) మీరు ఇంజనీరింగ్ ప్రయత్నం చేయండి. గవర్నమెంటు నౌకరీ చేస్తారు.

అ. గి. మ. రా (సీతాఫల్ మండి) శ్రమ మీద మీకు ట్రయినింగుసీటు దొరుకుతుంది.

గ. జ. మో. రా (రామడుగు) మీరు ఓర్పుతో చదవండి. గొప్ప విద్య వస్తుంది.

మం. కా. గో. రా (పానుమకొండ) పరీక్ష యీసారి ప్యాసవుతుంది.

కో. శ్రీ (చుడిబజారు) మీ ప్రయత్నం అనుకూలిస్తుంది.

ఎ. రా (గద్వాల్) పరీక్షలో జయం పొందుతారు.

బి. జె. ఈ. రా (గద్వాల్) ప్యాసవుతారు.

వినాయక్ రావు (గద్వాల్) మార్కు పరీక్షలో జయం లభిస్తుంది.

డాకయ్య (మహబూబ్‌నగర్) వాల్గు మాసములలో భార్యకు గర్భసూచనలు కన్పించును.

పాపయ్య (సంపాజాద్) మీరు భయపడవలసినదేమీ లేదు. మార్కులో పరీక్ష ప్యాసవుతుంది.

అ. వెం. కృ. మూ (బొలారం) పై సంవత్సరం డిపార్టుమెంటులు పాస్టు ప్యాసవుతారు.

చె. జ. గు ప (సరూర్‌నగర్) రాజకీయాలలో అభివృద్ధి కనిపిస్తుంది. అక

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు	....
ప్రశ్న	....
పుట్టిన స్థలము పేరు	....
సమయము	....
పుట్టిన తేదీ	....
విలాసము	....

గ్రామ సీమలలో సినిమా, టెలివిజన్ సౌకర్యాలు

వ్యవసాయ క్షేత్రంలో పనిచేసేవ్యక్తికి సినిమాలన్నా, టెలివిజనన్నా ఇష్టమీరట ఒకవింతను కలుగజేసే విషయమేమీకాదు. గ్రామ సీమలలో నివసిస్తోన్న అతలాది ప్రజలు నిత్యం టెలివిజన్ కార్యక్రమాలను చూసి ఆనందిస్తున్నారు.

సోవియట్ ఫిల్ము స్టూడియోలు ఏటా 187 చలన చిత్రాలను నిర్మిస్తున్నాయి. మరోవంద చిత్రాలను విదేశాలలో కొనడం జరుగుతోంది ఈ చిత్రాలన్నిటిని చూసేది ఒక్క పట్టణవాసులే కాదు. వీటిని గ్రామాలలోవున్న 95000 ప్రొజెక్టర్లు ప్రదర్శిస్తున్నాయి. వీటిలో 20 000 సంచారక ప్రొజెక్టర్లు.

అటు ఉత్తరకొనమున్న దృవపుబింకరాపరులూ యిటు మధ్యఆసియాలో నివసిస్తున్న పశుల కాపరులూ ఈసినిమాలను చూడగలుగుతున్నారు. వ్యవసాయ క్షేత్రాలలోనూ, హాలంతగలిని పాలాల్లోనూ, సమష్టి వ్యవసాయ క్షేత్రాలన్నిటిలోనూ ప్రభుత్వ క్షేత్రాలన్నిటిలోనూ, ఈచిత్రాలు ప్రదర్శించబడుతున్నాయి.

ఈ చలన చిత్రాలను ప్రతిగ్రామీణ జనవదాలకు ఎలా అందించడమా అన్న సమస్య పది సంవత్సరాలక్రితం తలెత్తింది. కాని యీవాడు ఆసమస్య ఆచరణీయాన్ని పరిష్కారమైదనే పరిగణించవచ్చు అంటే పల్లెజనులు క్రమంగా సినిమాలకు వెళ్లున్నారన్నమాట. గ్రామాలలోని సినిమాహాలులు పట్టణాలలోని సినిమా థియేటర్లకు ఏమీ పిపోవు, ఈసినిమా హాళ్ళకొరకు చక్కని కట్టడాలను విధిగా కొత్త భవనాలను కేటాయించారు. ప్రతిక్లబ్బు భవనానికి ప్రతి సాంస్కృతిక భవనానికి ప్రాజనులు చేసుకొనే సొంత సౌకర్యాలు వున్నాయి. పట్టణ సినిమా థియేటర్ల కంటే వసతులకి గ్రామాలలోని సినిమా హాళ్ళ వసతులకి ఏమీతేడా ఉండదు. కొత్తగా విడుదలైన చిత్రాలను మాస్కో నగరంలోనూ, రిపబ్లిక్కుల రాజధానీ నగరాలలోనూ, ప్రాంతీయ కేంద్రాలలోనూ, గ్రామ ప్రాంతాలలోనూ ఏకకాలంలో ప్రదర్శిస్తారు.

సోవియట్ యూనియన్ ఒక బహుళ జాతుల సమాఖ్య. ఈ జాతులకొరకు స్థానికఫిల్ము స్టూడియోలలో చిత్రాలను నిర్మిస్తారు. ఈస్టూడియోలే రష్యన్ చిత్రాలనీ విదేశచిత్రాలనీ తమ స్వభాషలలోకి డబ్ చేసుకుంటాయి, జాతీయ చిత్రాలు ఏయే రిపబ్లిక్కులలోనిర్మాణమౌతాయో ఆయా రిపబ్లిక్కులలో అవి సర్వసాధారణంగా ప్రజాదరణ పొందుతాయి

రచయిత ఇంద్రిబిజోర్‌కిన్ యిలా అన్నారు. వేనోకసారి ఒక సన్నివేశాన్ని చూడడం సంభవించింది దర్యాల్ ప్రాంతపు చెరువో—ఇన్‌గమ్ సమష్టి వ్యవసాయబార్లు తమప్రాంతాన్ని ఘాట్ చేసిన సినిమాను చూశారు, ఆచిత్రాన్ని వరుసగా నాలుగురోజులు ప్రదర్శించమని ఆపరేటర్‌ని అడిగారు. ప్రతిరాత్రి ప్రేక్షకులు ఎక్కువ కెక్కువసంఖ్యలో వచ్చారు. వారిలో కొంతమంది ఆ చిత్రాన్ని పదేపదే చూశారు.

ప్రజలు అనేకంగా సినిమాలకు వెళ్తున్నారూఅంటే టిక్కెట్లుధర తక్కువగా ఉండడం కారణం కావచ్చు. పెద్దవారి టిక్కెట్టు 20 కొపెక్కులను మించదు. (ఒక సిగరెట్టుపెట్టెధర) పిల్లల టిక్కెట్టు రేటొక్కటి. అంతేకాకుండా ప్రతి చిత్రంతోపాటు వార్తా చిత్రాలనూ, డాక్యుమెంటరీ చిత్రాలనూ, ప్రత్యేక వ్యవసాయ ఉత్పత్తి వార్తా చిత్రాలనూ చూపుతారు.

సోవియట్ యూనియన్‌లో ఫిల్ము డిస్ట్రిబ్యూషన్ వ్యవహారం ప్రభుత్వ పరంగా వుంటుంది. దూరంగా ఎక్కడో మారుమూలల్లో వున్న ప్రాంతాలను కూడా నిర్లక్ష్యం చేయడం జరగదు. నిత్యం సినిమాలను ప్రదర్శించే పని తరచూ సివిల్ ఏవియేషన్ శాఖవారిపై వుంటుంది. ఉదహరణకి ఒబ్బుతోరోవ్‌స్కీ జిల్లా పెత్రోపావ్‌లొవ్‌స్కీ—కంచాత్‌స్కీ ప్రాంతీయ కేంద్రానికి వెయ్యి కిలోమీటర్ల దూరంలోవుంది. ఐనా కొత్తఫిల్ములను విమానాలలో తీసుకువచ్చి ఆజిల్లాలోని 16 గ్రామాలలో నిత్యం ప్రదర్శిస్తారు.

ఇటీవల క్లబ్బుల్లోనూ, సాంస్కృతిక భవనాలలోనూ, వున్న మామూలు వెండితెరలను మార్చి వైడ్ స్క్రీన్‌లను ఏర్పాటుచేస్తున్నారు. వైడ్‌స్క్రీన్ పనిచాలక దశలు అప్పుడే పనిని ప్రారంభించాయి రష్యన్ ఫెడరేషన్, ఉక్రెయిన్ అర్మేనియా తదితర రిపబ్లిక్కుల్లోని పల్లెపాఠశాలలన్నీ ప్రజలకు వైడ్‌స్క్రీన్ చిత్రాలను చూపుతున్నాయి. ఉక్రేయిన్‌లోసంచారక సినీ—పనోరమా థియేటర్ కూడా వుంది.

విద్యా విలువ

చిత్రాలను విద్యకొరకై వినియోగించడం విజయవంతంగా సాగుతోంది వ్యవసాయ రంగంలో అధునిక శాస్త్రీయమైన పోకడలనూ ముందంజ వేస్తూన్న క్షేత్రవిధానాలనూ చూపే అనేకచిత్రాలను మాస్టూడియోలు ఏటా నిర్మిస్తున్నాయి, ఇలాంటి చిత్రాలను పట్టణగ్రామాలే ప్రదర్శించే ప్రొజెక్టర్లతో వ్యవసాయ క్షేత్రాలలో ఉచితంగా చూపుతున్నారు.

ప్రత్యేక సినీ—టెక్నోరియంలు అనేకంగా పల్లె ప్రాంతాలలో పనిచేస్తున్నాయి. ఒక్కడ వ్యవసాయ నిపుణులు, పశుసంపద ప్రవీణులు, కంబైన్ అవరేటర్లు, ట్రాక్టర్ డ్రైవర్లూ సినిమాలను ప్రదర్శిస్తూనే ప్రత్యక్షంగా వ్యాఖ్యానాలిస్తుంటారు.

టెలివిజన్

చలన చిత్రాలను అనుసరిస్తూనే టెలివిజన్ కూడా గ్రామ జీవితంలోకి దారి తీసింది. ఈ గ్రామీణ జీవితంలో ట్రాక్టర్లు ఏవిధంగా పశుగవ్వాములయ్యాయో అదే విధంగా టెలివిజన్ కూడా పాలుపంచుకుంది. ఈ నాడు సోవియట్ యూనియన్‌లో ఒక్కొక్కటి 5 మైళ్ల వ్యాసార్థంగల మేరకు ప్రసారం చెయ్యగలిగే టెలివిజన్ కేంద్రాలు 180 వున్నాయి. అంతే కాకుండా 260 రిలేస్టేషన్లు వున్నాయి టెలివిజన్ కార్యక్రమాలు మొత్తం 12 కోట్ల జనాభా గల ప్రాంతానికి ప్రసారమౌతాయి. టెలివిజన్ ప్రసార కేంద్రానికి, రిలేస్టేషన్‌లకి 60—90 మైళ్ళ దూరంలో నివసిస్తోన్న ప్రజలకు టెలివిజన్ సౌకర్యాలు అనేకంగా అందుబాటయ్యే అవకాశాన్ని విస్తృతం చేసేందుకని తక్కువ పవర్ గల టెలివిజన్ రిలే స్టేషన్‌లను ఉపయోగిస్తూన్నారు. టెలివిన్ పెట్లు న్యాయసమ్మతమైన దరలకు లభించడం వల్లనూ, టాక్సు లేకుండా ఉపయోగించుకోవచ్చును గనుకనూ పల్లె ప్రాంతాలలో కొట్టకొంది ప్రేక్షకులు టెలివిజన్ కార్యక్రమాలను చూడగలుగుతున్నారు. స్థానిక టెలివిజన్ స్టూడియోలు తరుచూతను ప్రసార కార్యక్రమాలలో పాల్గొనేందుకని పనిమీద వ్యవసాయ దార్లను ఆహ్వానిస్తాయి. వ్యవసాయ కార్మికుల కొరకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తాయి. నిత్యం టెలివిజన్ వ్యవసాయ క్షేత్ర వార్తలను చూపుతాయి.

రిపబ్లిక్ రాజధానీ నగరాలు. ప్రాంతీయ కేంద్రాలు. పెద్ద పెద్ద కేంద్రాలతో సహా 80 పట్టణాలలో మాస్కో టెలివిజన్ కార్యక్రమాలను చూడవచ్చు అంతేకాకుండా మాస్కో నగర పరిసర ప్రాంతాలలోని వేలాది గ్రామాలు కూడా యీ కార్యక్రమాలని చూడవచ్చు. కేబుళ్లూ, రేడియో రిలేలైన్లూ త్వరిత గతిని నిర్మిత మౌతున్నందుకు ధన్యవాదాలు. సోవియట్

[మిగతా 6 వ పేజీలో]

పోస్టాఫీసులో...

[4 వ పేజీ తరువాయి]

మనమీ భయపడాలి— అనువుమరి..... టైము కాబట్టోంది—పెంటనే వెళ్ళాలి. మిగిలాది అంతా బాగానే ఉంది ....అం మూడు నిముషాలు అయినట్లుంది.... రైటో....వస్తా....పెట్టెయ్—

"హాలో".... ఓవర్ ....అం మాకాలు కాలు కాదండీ....కాల్ — అదే...ట్రాంట్రాంట్రాం.... టెలిఫోనదిది పీపీ రెడీ... తినిపోండి....అం....

"హాలో.... హాలో.... కోడ్.... మీ పీకాండర్ కాక్‌కరరయియో....రామ్ రామ్‌లాలా....ఇమ్లి క్యా భావ్ హై యిమ్లి—

టెలిగ్రాఫ్ డెమ్మీ ఎదా తెరిపే లేకుండా— ఒకటే గోల.... కట్టు కట్టు కట్టు కడ. కడ.....

"ఖాసీంసాబ్ ముజే కుచ్ ఖత్ ఆయా క్యా....

కౌంటర్‌లో గుంపు రోడ.... యిటు డెమ్మీ ప్రక్కన సిగ్నలర్ చేసికొంటు కొలగాములుకోళ్లలు... "గ్రాండ్ మదర్ సీరియస్.... స్టార్ట్ ఇమీడియట్లీ....సెలవ కోసరం సృష్టించిక తాతమ్మ చావు టెలిగ్రాఫు....ఆ గ్రాండ్ మదర్ ఎన్నడో గ్రాండ్‌గా చచ్చిపోయి ఉంటుంది.... అవసరం కోసరం మళ్ళీ చంపారు..... పాపం.... హతోస్మి....

"వైర్ టూ హండ్రెడ్...."జాలీగా జాయ్‌గా గడిపే పట్టణంలోని మధుక్రుడు.....పాపం సంధ్రికిచ్చిన మనీ రిక్వెజిషన్ మెసేజ్.... ఓన్లీ టూ హండ్రెడ్.....—

"కంగ్రాట్స్ అన్ బికమింగ్ ఎ ఫాదర్" సంతానం కన్నందుకు సంతోషంతో సంబరంతో....శుభాకాంక్షలు.... జనం ఎక్కువవుతున్న కొద్దీ భోజనానికి యిబ్బంది అవుతుందని తెలిస్తే....ఆ టెలిగ్రామూ ఉండదు....కన్నందుకు ఈయనకు కలకలమూ తప్పదు....

"దోరా ....బిల్లలు.... ఐదు బిల్లలు గాహాతె దోరా....."

"ఏం బిల్లలోయ్...."

"అయే దోరా....బిల్లలు....తిక్కతు గయేదో దోరా....వాకు సమయ్‌గాదు పైసల్ తీసికొంటుందుకు అటుక పెడ్తరు చూడు గయే....."

రసీదు టిక్కెట్లు....యివేనా....

"ఆ....అ.....గవ్వే దొరా..... యియ్యు...."

కొద్దిగా అలస్యమైనందుకు ఒక కోల మొహం కొర కొర చూపు....

యిదిగో మిస్టర్....ఒక కార్డ్ యివ్వు అంత అదిరిపాటూ ఒక కార్డు కోసరం

"అగు మిస్టర్ .... ఆత్రపడవేం.... మర్యాదకు మర్యాద....వెల్లకుఆఫీసులో పగలేమిటి....మర్యాద్గా మాట్లాడానని ఎంత వెల్లకి సర్వెంట్ అయినా ....వీడూ మనిషేగా....నీ డకి చీమూ రక్తమూ ఉండవూ.... కోరే దల్లా మంచిమాట మాత్రమే.... కాదూ!—

"ఒక మనీ ఆర్డర్ ఫారమ్ యిస్తారూ గురువాతం గాదూ?.... సెలవ నుండి ఎప్పుడొచ్చారు!....అరే ....యింకో మాష్టారేరి శర్మగారూ.....

నేను రాగానే....ఎక్కడికోఇప్యూట్ చేసారు సార్ ....అందుకనే ఈ గొడవ మాస్టారో.....ఆఫీసుకువేళయింది. కానీ....టైము లేదూ.... ఈ వందడిపాజిట్ చేసి పుస్తకం మీ వద్దే ఉంచండి.... మా అబ్బాయి వస్తే యివ్వవాకండి.... పాయంత్రం తీసికొంటా....ఓకే....

కౌంటర్‌లో ఉన్న గళ్ళ బుష్కోటు జాకాయ్ మూరెడు మూతి ద్వారా.... మాముల్లాంటి నాసికారంధ్రాల ద్వారా చార్ మీనార్ ధూమ విసర్జన.....

"ఏయ్ మిస్టర్ ....సిగరెట్టు అపతల పారేయ్....ఛీ.... నెబ్బాన్స్.....

"బాబోయ్....బావద్దు.... తెండొంత లుండా లండోయ్....బావర్సు.... వర్సు రెండొందలు ... డొందలు.... దలు.... "రష్‌లో పర్సను మిస్ చేసికొన్న నిద్రి మత్తు నిపోలావు రాగాలావన.....

ప్రేలాపన—

మళ్ళీ రంగయ్యకు, పిర్యేళ్ళరాళ్ళకు దగ్గరిమండి కాలు. అవర రాధా కృష్ణుల రజిష్టర్డ్ మ్యారేజి శుభవార్త..... రంగయ్య గుండె తంగువ పగిలింది..... లోలోపల సంతోషమే..... ఒక్కత్తె పెళ్ళన్నా అయిందిని....కట్నాలకాళ్ళ మోత.....ఈజీగా తిరిపోయింది.....

'వంటలు గారూ .... మనిఆర్డర్లు....?

'లేదయ్యా పైమయింది .... మూడు పది .... మూడింటికి క్లోజ్ .... చూడు గీత కూడా కొట్టేశాను .... 'గురువారం గుండెల్లో జి.టి. లు పరుగెత్తుతున్నాయ్ ....

మని ఆర్డర్లు ఒకటే రెండూన్నాదు .... మనీ సర్క్యులేషన్స్ దొంతర్లు .... దొంతర్లు ..... మానవుని ధనాశకు శార్దూలాల దొంతర్లు ....

'అయ్యో .... దణ్ణం .... మా దొర మీకు సలామ్ చెప్పమన్నాడు దొరా .... ఎట్లాగయినా ఈ మని ఆర్డర్ యివాళ పంపాలె .... కాకా ఆఫీసు పరిభాష .... అదీ ఈ ప్యూను కలిపించి మాట్లాడితనే ....

కాసేపటికి గుమాస్తా ఫ్రీగా గాలి పీల్చివేసెను ....

యింకొక్కటుంది .... అదయితే అయినట్టే .... ఆరోజు ఎక్కౌంటు ....

'అమ్మాయ్ .... మా ఫ్లారూ .... యిరవై పార్టు .... కాలోయ్ .... ఒకటే అరాచాదు'. .... మీరిందాక ఖాసింకు యిరవై మని ఆర్డర్ పేమెంట్‌కు యిచ్చారు. కడండి! ....

హ్హి హ్హి హ్హి .... థ్యాంక్యూ .... ట్యాలిడ్ .... ఖాసీం .... రెండు స్పెషల్ లాయ్ .... తీసికొనిరా ....

ఎక్కౌంట్ ట్యాలీ అవుతే .... లేదు సంబరం .... ఏరోజు కారోజు అంతే .... అనవాయితీ ....

అర్థరాత్రి పదింటికి ....

మాష్టారూ! .... గావు కేక అది పిలవడం .... హైదరాబాద్ ట్రంక్ కాలట .... కనెక్షన్ రేట్ .... మాష్టారు ఆవులింతతో ఆగమనం .... నిద్రబోతూ. లేస్తూ, ఆ కాలొచ్చేటప్పటికి కాలాలో పన్నెండు గంటలు, రెండో ఆట జనం ....

మాస్టర్ సాబ్ .... దో కార్డ్ మిల్ సక్తాహైక్యా .... అర్థరాత్రి నిశాచరుని అర్థంలేని అభ్యర్థన ....

హైరో ముస్లిసాబ్ ఆయోంగే సాదే జారాకో ....జల్ మిల్తా .... వవ్వా. తమ్‌రీఫ్ రఖో .... 'మాస్టర్ సాబ్ మనస్సు మండి మాట్లాడిన వ్యంగ్య ధోరణి.

'ఏటప్పాబాసా వాతేభి ఐసాబాత్ కర్‌నే కభీ కభీ .... 'హైజామా సవరించుకొంటూ తనని తాను సమర్థించుకొంటూ దిక్కులు తిస్తున్నాడు .... తోటి స్నేహితుడితో ....

మాష్టారు, నిద్రమత్తులో, అనంతమంత ఆవులింత .... కాల్ కేర్‌ఫుల్...

కిటికీ దణేల్ ....

తెల్లారు తుంది యింకాసేపు ఉంటే .... మళ్ళీ మొదలు .... చంక్రిమణం ....

'అగర్ ఫిర్ దోసే బార్ ఎజమీన్ అస్త్.... జమీన్ అస్త్.... జమీన్ అస్త్ జమీన్ అస్త్ అని చెప్పినే చూపో స్వర్గధామం అంతా యిక్కడే ఉంది అన్నాడు మనోకవి .... కాని అప్పుడు పోస్టాఫీసులు లేవేమో.... యిప్పుడు చూస్తే ఆ స్వర్గధామం అంతా ఈ ఉప్పాకాశాలోనే అంటాడుతత్వర.... ఎంతో అనందించేదు. నిర్జీవంగా తేదీ పట్టు యిచ్చారు. కడండి! ....

హ్హి హ్హి హ్హి .... థ్యాంక్యూ .... ట్యాలిడ్ .... ఖాసీం .... రెండు స్పెషల్ లాయ్ .... తీసికొనిరా ....

ఎక్కౌంట్ ట్యాలీ అవుతే .... లేదు సంబరం .... ఏరోజు కారోజు అంతే .... అనవాయితీ ....

అర్థరాత్రి పదింటికి ....

మాష్టారూ! .... గావు కేక అది పిలవడం .... హైదరాబాద్ ట్రంక్ కాలట .... కనెక్షన్ రేట్ .... మాష్టారు ఆవులింతతో ఆగమనం .... నిద్రబోతూ. లేస్తూ, ఆ కాలొచ్చేటప్పటికి కాలాలో పన్నెండు గంటలు, రెండో ఆట జనం ....

మాస్టర్ సాబ్ .... దో కార్డ్ మిల్ సక్తాహైక్యా .... అర్థరాత్రి నిశాచరుని అర్థంలేని అభ్యర్థన ....

హైరో ముస్లిసాబ్ ఆయోంగే సాదే జారాకో ....జల్ మిల్తా .... వవ్వా. తమ్‌రీఫ్ రఖో .... 'మాస్టర్ సాబ్ మనస్సు మండి మాట్లాడిన వ్యంగ్య ధోరణి.

'ఏటప్పాబాసా వాతేభి ఐసాబాత్ కర్‌నే కభీ కభీ .... 'హైజామా సవరించుకొంటూ తనని తాను సమర్థించుకొంటూ దిక్కులు తిస్తున్నాడు .... తోటి స్నేహితుడితో ....

మాష్టారు, నిద్రమత్తులో, అనంతమంత ఆవులింత .... కాల్ కేర్‌ఫుల్...

కిటికీ దణేల్ ....

తెల్లారు తుంది యింకాసేపు ఉంటే .... మళ్ళీ మొదలు .... చంక్రిమణం ....

'అగర్ ఫిర్ దోసే బార్ ఎజమీన్ అస్త్.... జమీన్ అస్త్.... జమీన్ అస్త్ జమీన్ అస్త్ అని చెప్పినే చూపో స్వర్గధామం అంతా యిక్కడే ఉంది అన్నాడు మనోకవి .... కాని అప్పుడు పోస్టాఫీసులు లేవేమో.... యిప్పుడు చూస్తే ఆ స్వర్గధామం అంతా ఈ ఉప్పాకాశాలోనే అంటాడుతత్వర....

అంతరిక్ష గైరోస్కోప్: ద్రవీభూతమైన పదార్థాన్ని ఉపయోగించే ఈ పరికరం అతి సున్నితమైన చలనాన్ని సైతం చూపగలదు. భవిష్యత్తులో నిర్మించనున్న అంతరిక్ష ప్రయోగ వేదికలను స్థిరమైన స్థితిలో ఉంచడానికి ఉపకరించే సాధనంగా దీనిని రూపొందించవచ్చు.

పరాజితుడి వేదన

(4వ పేజీ తరువాయి)

మంది సహాయ సహకారాలవల్ల ముదలియార్ మంచితనంవల్ల ముదలియార్ ఇట్లోనే ప్రవేశించి ఆయన నలుగురి పిల్లలకు ట్యూషన్లు చెప్పుండేవాణ్ణి. గడిచి చెలకు ఏభై రూపాలిచ్చేవాడు. భోజనానికి 40 రూపాయలు పోగా వచ్చే ఖర్చుకు మిగుల్చుకునేవాణ్ణి నువ్వు కూడా ఉండిఉంటే మనమిద్దరం కలిసి మెలిసివంట చేసుకు తినేవాళ్ళం. చాలా చవకగా తేలిపోయేది. అల్లా రెండు వేలు గడిచేసరికి ఇద్యోగంలో ప్రవేశించాను. ఇప్పుడు భగవంతుడి దయవల్ల నా పరిస్థితి బాగుంది. ఉద్యోగం వచ్చిన తరువాత నిన్ను ఒకటి రెండుమారులు అడిగాను కానీ "నువ్వు రాను పొమ్మన్నావు. వెళ్ళి వెళ్ళి ఆరొంపిలోపడ్డావు. నాబామాటలు అంటూంటే వడుతూ చేతకాని జీవితం చేతులార తెచ్చిపెట్టుకు ముక్కుమూసుకుని గడపడం నాకు చేతకాదు. అందుకే స్వతంత్రుణ్ణయి వివాహం గలిగా వ్యవహరిస్తున్నాను. అయినా ఇంతకాలం పెట్టినవాడు కొద్దికాలం పోషించలేడుగా? ఇంతలోనే బరువైప